RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 05 అక్టోబర్ 2025 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:106

## కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతున్నది

## మంత్రి దామోదర్ రాజనర్సింహా



**జూబ్లీహిల్ ్స ప్రజాబలం ప్రతినిధి:**స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతున్నదని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ధీమా వ్యక్తం చేశారు.

పార్టీ, ప్రభుత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని ఆయన తెలిపారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహా శనివారం సాయంత్రం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో సమావేశం నిర్వహించారు.

మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకరయ్య, పర్ణికారెడ్డి, రాజేశ్ రెడ్డి, గవినొళ్ల మధుసూదన్ రెడ్డి, మేఘా రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో అవలంభించాల్సిన వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, ప్రచార శైలి, ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లడం, ప్రతిపక్షాల విమర్శలకు ఎప్పటికప్పుడు ధీటుగా బదులివ్వడం, సోషల్ మీడియాలో జరిగే అసత్య ప్రచారాలను ఎదుర్కొని.. ప్రజలకు నిజాలు తెలియజేయడం వంటి పలు అంశాలు సమావేశంలో చర్చించారు.

ఆయా అంశాలపై ఎమ్మెల్యేలు, నాయకులకు మంత్రి దామోదర్ రాజనర్సింహా పలు సూచనలు చేశారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు, నాయకులకు టికెట్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

టికెట్ల కేటాయింపు విషయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.

నాయకుల మధ్య సమన్వయ లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరువ చేయాలన్నారు.

సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ఆరోపణలను బలంగా తిప్పికొడుతూనే, ప్రజలకు వాస్తవాలు తెలిపేలా కార్యకర్తలను సమాయత్తం చేయాలని మంత్రి సూచించారు.



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**ఇటీవల అనారోగ్యానికి గురైన సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ ని గచ్చిబౌలి కేర్ హాస్పిటల్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. వైద్యులను వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. నాగుల సత్యనారాయణ గౌడ్ త్వరగా కోలుకోనీ మళ్ళీ యధావిధిగా రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## కొండాపూర్ సర్వేనెంబర్ 59లో హైడ్రా కూల్చివేతలు



**కొండాపూర్ ప్రజాబలం ప్రతినిధి:**హైదరాబాద్ కొండాపూర్ సర్వే నెంబర్ 59 లో హైడ్రా కూల్చివేతలు ప్రారంభించింది. ఇటీవల సుప్రీంకోర్టు లో ప్రభుత్వానికి అనుకూలమైన తీర్పు రావడంతోటి శనివారం ఉదయం నుంచి బిక్షపతి నగర్ లోఉన్న నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. రెండున్నర దశాబ్దాల నుంచి ఈ భూమిపైన వివాదం నడుస్తూ ఇటీవల కాలంలో సుప్రీంకోర్టులో ఈ స్థలం ప్రభుత్వందే అని తీర్పు రావడంతో స్థలం స్వాధీనం చేసుకుంది. సర్వే నెంబర్ 59లో ఉన్న 36 ఎకరాల స్థలాన్ని 12 మంది రైతుల ఆధీనంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కూల్చివేతల విషయం తెలిసిన స్థానికులు భారీగా అక్కడకు చేరుకొని ఆందోళన చేసారు.

## ఓట్ చోరీ సంతకాల సేకరణ కార్యక్రమాలను సీరియస్ గా తీసుకున్న టీపీసీసీ.





**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**శనివారంనాడు సాయంత్రం జూమ్ సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో మాట్లాడనున్న ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్..

మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉమ్మడి జిల్లాల ఇన్చార్జలు, డీసీసీ అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్ లు, టీపీసీసీ ఆఫీస్ బేరర్లు, అనుబంధ సంఘాల చైర్మన్ లు, అధికార ప్రతినిధులతో జూమ్ సమావేశంలో మాట్లాడనున్న ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్...

## ఆటో డ్రైవర్ల కోసం ఒక యాప్ తయారు చేసి బుకింగ్ లు వచ్చేలా చేస్తాం.

వార్తా 6 లో

### డ్రైవర్ల సేవ కార్యక్రమంలో ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

## దామోదర రెడ్డికి నేతల ఘన నివాళి

### దామోదర్ రెడ్డి పాడే మోసి అంతిమ సంస్కారాలలోపాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**నల్ల గొండ అక్టోబర్ 4 ప్రజాబలం ప్రతినిధి**తుంగతుర్తి లో మాజీ మంత్రి ఆర్. దామోదర రెడ్డి అంత్యక్రియలలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని దామోదర్ రెడ్డి ని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి పాడే మోసి అంతిమ సంస్కారాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు తదితరులు పాల్గొని దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. సుదీర్ఘ కాలంపాటు కాంగ్రెస్ పార్టీ కి సేవలు అందించిన దామోదర్ రెడ్డి పార్థివ దేహంపై పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ జెండా కప్పి నివాళులు అర్పించారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనీ ఎర్రగడ్డ డివిజన్ లో హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన





ఎర్రగడ్డ డివిజన్ లోని 2.16 కోట్ల రూపాయల వ్యయంతో నటరాజ్ నగర్, శంకర్‌లాల్ నగర్, ఛత్రపతి శివాజీ నగర్ వద్ద CC రోడ్లు వేయడం &నటరాజ్ నగర్, బంజారా నగర్, కమ్యూనిటీ హాల్‌ల పునరుద్ధరణ కు శంకుస్థాపన

హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా & మురుగునీటి బోర్డు నుండి 53 లక్షల రూపాయల వ్యవయంతో శంకర్ లాల్ నగర్ & సంజయ్ నగర్ వద్ద నీటి సరఫరా లైన్ల సీప్లేస్మెంట్ & సంజయ్ నగర్, సుల్తాన్ నగర్, ఫాతిమా నగర్ వద్ద మురుగునీటి లైన్ల భర్తీ కి శంకుస్థాపన

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీలు మీర్జా రహమత్ బెగ్ ఖాద్రి ,మీర్జా రియాజ్ హాల్ హాసన్ ఎఫండీ, కౌసర్ మొహినుద్దీన్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ , కార్పొరేటర్ సీఎన్ రెడ్డి జోనల్ కమిషనర్ హేమంత్ ,ఇతర ముఖ్య నేతలు, అధికారులు

మంత్రి పొన్నం ప్రభాకర్ గారి కామెంట్స్

ఎర్రగడ్డ డివిజన్ లో 2.16 లక్షల రూపాయల తో సీసీ రోడ్లకు %ఽ% కమ్యూనిటీ

54 లక్షల రూపాయలతో మురుగు నీటి కాలువల పునరుద్ధరణకు శంకుస్థాపన చేసుకున్నాం

పక్కన ఉన్న స్థలం ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్క్ ఏర్పాటు చేసుకుంటున్నాం..

రేపటి నుండి పనులు ప్రారంభం అవుతాయి..

వాకింగ్ ట్రాక్ ,పిల్లల గేమ్స్ తదితర ఏర్పాటు చేస్తారు..అధికారులకు ఇప్పటికే ఆదేశించడం జరిగిందిడ్రింకింగ్ వాటర్ ,శానిటేషన్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు

హైదరాబాద్ లో 60 వేలకు పైగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ అందిస్తున్నాం..

జూబ్లీహిల్స్ అభివృద్ధి ముఖ్యమంత్రి గారు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నారు.

ఇక్కడ కూడా డబుల్ బెడ్ రూం లు పంపిణీ చేస్తున్నాం.. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం..

ప్రజా పాలన ప్రభుత్వం లో సంక్షేమం అభివృద్ధి జోడెద్దుల మాదిరి పని చేస్తుంది..

ప్రజాబలం

05 అక్టోబర్ 2025 ఆదివారం

# సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీకి ఏమైంది

వారంలో ఐదు రోజులు పని.. ఐదు అంకెలకు మించిన జీతం.. బోనస్ లు.. ఇంక్రిమెంట్లు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సౌకర్యాలు.. కంపెనీ మారితే చాలు శాలరీ హైక్ అయ్యేది. కనివిని ఎరుగని రేంజ్ లో కనక వర్షం కురిసేది. ఐటి ఇండస్ట్రీలో పనిచేసే ఎంప్లాయి ల గురించి పై ఉపోద్ఘాతం మాదిరిగానే చెప్పుకునేవారు.. అంతేకాదు ఐటీ పరిశ్రమలో పనిచేసే వారికి అమ్మాయిలను ఇవ్వడానికి చాలామంది పోటీపడేవారు. కోరినంత కట్నం.. తగినంత బంగారం.. కావలసినంత పొలాలు ఇచ్చేవారు. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది.ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడుతున్న పరిస్థితులు.. ఐటీ సేవలకు తగ్గిన గిరాకీ.. ఫలితంగా ఐటి పరిశ్రమ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోంది. పైగా కృత్రిమ మేధ అందుబాటులోకి రావడంతో చాలామంది ఉద్యోగాలు కోల్పోతున్నారు. గడచిన మూడు సంవత్సరాలుగా ఐటీ పరిశ్రమలో తొలగింపులు తప్ప కొత్త నియామకాలు లేవు. ప్రాంగణ నియామకాలు లేకపోవడంతో చాలామంది నిరుద్యోగులుగా మిగులుతున్నారు. ఒకవేళ నియామకాల ప్రక్రియ జరిగినప్పటికీ ఉద్యోగాలు తక్కువ స్థాయిలో ఉంటున్నాయి. ఇక కోర్ ఇంజనీరింగ్ కు డిమాండ్ తగ్గడంతో చాలామంది సాఫ్ట్వేర్ వైపుకు వస్తున్నారు. దీంతో కోర్సులు చదివేవారు పెరిగిపోతున్నారు. ఉద్యోగాలు వారికి తగ్గట్టుగా లేకపోవడంతో నిరుద్యోగం పెరిగిపోతుంది. ఉద్యోగాల కల్పనలో అంతరం వల్ల యువతలో నిరాశ కనిపిస్తోంది.మూడు సంవత్సరాలుగా ఐటీ ఇండస్ట్రీ తిరోగమనాన్ని ఎదుర్కొంటున్నది. ఇదే అదునుగా కంపెనీలు కూడా అడ్డగోలుగా ఉద్యోగాలలో కోతలు విధిస్తున్నాయి. దీంతో చాలామంది ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇక మన దేశంలో పేరు పొందిన ఐటీ కంపెనీలు ఉద్యోగాల కోత విధిస్తున్నాయి. తాజాగా టిసిఎస్ కంపెనీ కూడా ఉద్యోగాలలో దారుణమైన కోత విధించింది ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలు తీర్చలేని ఉద్యోగులను మొహమాటం లేకుండా బయటికి పంపించేస్తోంది. సంస్థతో దీర్ఘకాలం అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం రెండు సంవత్సరాల పాటు వేతనాన్ని పరిహారంగా ఇస్తోంది. ఈ ఏడాది జూలై నెలలో దాదాపు 12,000 మందికి ఉద్వాసన పలికింది టీసీఎస్. ఇందులో భాగంగానే వారికి 3 నెలల పాటు నోటీస్ పీరియడ్ ఇస్తోంది. ఆ మూడు నెలలకు కంపెనీ ఉద్యోగులకు వేతనం చెల్లిస్తోంది. దీనికి తోడు అదనంగా ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు పరిహారం ప్యాకేజీ కింద వేతనం చెల్లిస్తోంది. ఎనిమిది నెలలకు మించి బెంచ్ పై ఉండే వారికి సింప్లర్ ప్యాకేజీ అమలు చేస్తోంది. వారికి నోటీస్ పీరియడ్లో ఉన్న వేతనాలు మాత్రమే చెల్లిస్తోంది.సంస్థతో 10 నుంచి 15 సంవత్సరాల అనుబంధం ఉన్న వారు తాజా లే ఆఫ్ లో ఉద్యోగం కోల్పోతే.. వారికి ఏడాదిన్నర పాటు వేతనాన్ని చెల్లిస్తోంది. 15 సంవత్సరాలకు మించి సంస్థతో అనుబంధం ఉన్నవారికి గరిష్టంగా రెండు సంవత్సరాలు పాటు వేదనంగా చెల్లిస్తోంది. అవుట్ ప్లేస్మెంట్ సేవలను కూడా అందిస్తోంది. ఒకవేళ మానసిక ఆరోగ్యం బాగోలేకపోయిన వారికి టిసిఎస్ కేర్ ప్రోగ్రాం కింద చికిత్స లేదా తెరపి అందిస్తోంది. ఒకవేళ రిటర్మెంట్ కు దగ్గర పడిన వారికి ముందస్తు పదవి విరమణ కూ అవకాశం కల్పిస్తోంది టిసిఎస్. వీరికి వారి అనుభవాన్ని బట్టి ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు వేతనాన్ని పరిహారం ప్యాకేజీ కింద చెల్లిస్తోంది. అంతేకాదు బీమా సౌకర్యాన్ని కూడా కల్పిస్తోంది.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో పనిచేసే ఉద్యోగులకు కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి 12,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించడం పరిశ్రమను షాక్ కు గురి చేసింది. అమెరికా టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా ఈ ఏడాది ఇప్పటివరకు 15,000 మంది ఉద్యోగులను తొలగించడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ మరింత ఆందోళన కలిగించే విషయం చెప్పింది. రాబోయే రోజుల్లో మరిన్ని లేఆఫ్స్ ఉంటాయని అంచనా వేస్తోంది. దీంతో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకున్నాయి.ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆటోమేషన్ కారణంగా టెక్ ఇండస్ట్రీలో భారీ మార్పులు వస్తున్నట్లు నాస్కామ్ తెలిపింది. బెంగళూరులో జరిగిన మీటింగ్ లో ప్రస్తుతం ఐటీ ఇండస్ట్రీలో పరిణామాలపై చర్చించింది. వర్క జరిగే విధానం పూర్తిగా మారిపోతోందని పేర్కొంది. సంప్రదాయ నైపుణ్యాల అవసరం చాలా తక్కువగా ఉంటుందని, కంపెనీలు తమ లక్ష్యాలకు అనుగుణంగా అడ్జస్ట్ అవుతున్నట్లు వివరించింది.

ఐటీ ఇండస్ట్రీ ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి సరికొత్త టెక్నాలజీ వైపు వెళ్తోందని నాస్కామ్ ప్రెసిడెంట్ రమేష్ నంబియర్ పేర్కొన్నారు. ఈ మార్పు ద్వారా ఉద్యోగులను ఎక్కువగా నియమించుకోవడంపై జాబ్ గ్రోత్ ఆధారపడదని తెలిపారు. అయితే ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం పడకుండా ఉండేలా కంపెనీలకు సాయం చేసేందుకు నాస్కామ్ ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు.ఐటీ ఇండస్ట్రీలో రాబోయే రోజుల్లో డిమాండ్ పెరుగుతుందని, అయితే కొత్త నైపుణ్యాలు ఉన్నావారికే అవకాశాలు లభిస్తాయని నాస్కామ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ వెలమకన్ని తెలిపారు. ముఖ్యంగా ఏఐ నైపుణ్యాలు అవసరం అన్నారు. క్లయింట్లు ప్రతి సంవత్సరం 15 శాతం మెరుగైన ఉత్పాదక కోరుకుంటున్నారని, కంపెనీలు పాత టెక్నాలజీపై పని చేసే ఉద్యోగులను కోరుకోవని చెప్పారు. అయితే ఎంట్రీ లెవెల్ ఉద్యోగులకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. వారికి కొత్త సాంకేతికతపై శిక్షణ ఇస్తే ఉద్యోగాలు కోల్పోయే ముప్పు ఉండదన్నారు.లేఆఫ్స్ కారణంగా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో ఎక్కుగా మిడ్, హై లెవెల్ ఉద్యోగులే ఉంటున్నారు. ఎంట్రీ లెవెల్ ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం లేదు. జీతాలు ఎక్కువగా ఉండటం, కొత్త నైపుణ్యాలు లేకపోవడంతో కంపెనీలు మిడ్, హై లెవెల్ సిబ్బందిని తొలగించి ఖర్చు తగ్గించుకుంటున్నాయి. ఐటీ ఇండస్ట్రీలోనే కొనసాగాలంటే ఎప్పటికప్పుడు అధునాతన సంకేతికతల్లో నైపుణ్యం పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# జిన్నింగ్ మిల్లులు టెండర్లలో పాల్గొనకపోవడంతో సమస్యను కేంద్ర ప్రభుత్వ దృష్టికి ఇదివరకే తీసుకెళ్లిన మంత్రి తుమ్మల.

**మంత్రి తుమ్మల ఆదేశాలతో ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ అధికారులను కలిసి CCI కొనుగోళ్లపై ఈనెల ఒకటవ తేదీన చర్చలు జరిపిన అధికారులు**



ఈ సంవత్సరం కొత్తగా తీసుకువచ్చిన నిబంధనలలో ఒకటి,రెండు నిబంధనల్లో కొంతమేర సడలింపులు, మిగతావన్నీ యధాతథంగా అమలుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

మరోమారు జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులతో, %జజ× వీణ% గారితో సమావేశం జరిపించి అమ్మకాలు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల.

అధిక వర్షాల నేపథ్యంలో దెబ్బతిన్న ప్రత్తి పంట. ఈదశలో రైతులను ఇబ్బంది పెడితే ప్రభుత్వం చూస్తూ ఉరుకోదన్న మంత్రి తుమ్మల.

..... జిన్నింగ్ మిల్లులు పత్తి కొనుగోలు టెండర్లలో పాల్గొనకపోవడం తో తలెత్తిన సమస్యలపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఇదివరకే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

తెలంగాణ రాష్ట్రంలో 43.29 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా 24.70 లక్షల క్వింటాల పత్తి ఉత్పత్తి కాగలదని అంచనా వేసినారు.

పత్తి ధరకు మద్దతు ధర అందించడానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో 12.9.2025 న సీసీఐ సి.ఏం.డి మరియు జిన్నింగ్ మిల్లర్లు తో సమావేశం జరిపారు.సీసీఐ విడుదల చేసిన టెండర్ లో లింట్ శాతం %ూ1. ూ%2 అలాట్మెంట్ స్లాట్ బుకింగ్ ఏరియా మ్యాపింగ్ కొరకు ఉన్న నిబంధన సుదీర్ఘంగా చర్చించారు

అయితే రాష్ట్రంలో 341 జిన్నింగ్ మిల్లులు ఉన్నా. ఇప్పటి వరకు టెండర్లలో ఎవ్వరు పాల్గొనలేదు.

తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు 20.9.2025 నాడు సీసీఐ విడుదల చేసిన లింట్ పర్సంటేజ్ %ూ%1 స్లాట్ బుకింగ్ ఏరియా మ్యాపింగ్ విషయాలు తగిన రీతిలో పరిశీలించి గత సీజన్ లో అనుసరించిన విధానం ఈ ఏడాది కూడా అమలు చేయాలని విజ్ఞప్తి చేయడం మరియు టెండర్లు వేయడానికి ముందుకు రాకపోవడం తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్యను త్వరగా పరిష్కారం చేయాలని కోరారు.

మంత్రి తుమ్మల ఆదేశాలతో ఈ నెల ఒకటవ తేదీన ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ అధికారులను ఈ విషయంపై కలిసి కొత్త నిబంధనలతో కొనుగోళ్ల ప్రక్రియలో సమస్యలు తలెత్తే ఆస్కారం కలదని మార్కెటింగ్ అధికారులు వివరించగా, దానిని అక్కడి పరిస్థితుల దృష్ట్యా సడలిస్తామని అధికారులు తెలియజేయడం జరిగింది.అదేవిధంగా లింటుశాతం కూడా ప్రతి 15రోజులకొకసారి నిర్ణయించి అమలు చేస్తామని తెలిపారు .అయినప్పటికీ జిన్నింగ్ మిల్లులు టెండర్లు వేయటానికి ముందుకు రాకపోవడంతో మరొకసారి సీసీఐ ఎండీ గారితో, జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులతో సమావేశపర్చి వారికున్న సందేహాలు,భయాలను తొలగించాలని ఆదేశించగా, తిరిగి సోమవారం నాడు మరొకసారి వారితో సమావేశమయ్యేందుకు మార్కెటింగ్ అధికారులు ఏర్పాట్లు చేశారు.

అధిక వర్షాల వల్ల రైతులు అనుకున్నంత మేర దిగుబడులు లేవని, ఈ సందర్భంలో రైతు ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎవరినైనా, ఎంతటివారినైనా ఈ ప్రభుత్వం ఉపేక్షించదని, వచ్చేవారం కొనుగోళ్లు ఎటువంటి పరిస్థితులోనైనా చేయాల్సిందేనని గౌరవ మంత్రివర్యులు స్పష్టం చేసారు.

# రెండు నెలల్లో ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ ప్రక్రియ ప్రారంభం

**డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తాం ..**
**కేసీఆర్ ప్రభుత్వం RRR ను పట్టించుకోలేదు**
**నేను మంత్రి అయిన తర్వాతనే 90 శాతం పైగా భూసేకరణ చేశాం..అందుకు రైతులను ఒప్పించాం**
**4లేన్ల RRRను ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నాం..కేంద్రం సహకరించాలి**
**దక్షిణ భాగం విషయంలో రైతుల అనవసర ఆందోళన చెందొద్దు**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నేను రైతులకు అన్యాయం చేసే వాళ్లం కాదు,రైతుల అంగీకారం తోనే ముందుకు పోతాం**
**ముఖ్యమంత్రి తో మాట్లాడి త్వరలో మంత్రుల కమిటీ వేస్తాం,నేను రైతు బిడ్డను..రైతుకు అన్యాయం జరిగితే ఊరుకుంటానా..!**
**లక్షన్నర కోట్ల విలువ గల ORR ను 7వేల కోట్లకు అమ్ముకున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం**
**చరిత్రలో రోడ్లను అమ్ముకున్న పాపం బిఆర్ఎస్ దే**
**రోడ్లు అమ్ముకున్న వాళ్లే..అబద్ధపు ప్రచారాలతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారు..**
**నల్లగొండ బిడ్డగా..ఈ గడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోను,- మీడియాతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

చిట్యాల:రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ ప్రక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు.

శనివారం నాడు మంత్రి చిట్యాల లో మీడియాతో మాట్లాడారు...

2017- 18 లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డు కు అంగీకరిస్తే..బిఆర్ఎస్ ప్రభుత్వం భూ సేకరణ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉన్నపుడు రైతులకు అన్యాయం జరగకుండా ధర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేట్ ఇప్పించి రైతులను ఒప్పించానని అన్నారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూర్తి చేసామని చెప్పారు.4లేన్ల RRR 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు.సంగారెడ్డి నుండి నర్సాపూర్,తూప్రాన్, గజ్వేల్,జగదేవపూర్ వయా భువనగిరి,చౌటుప్పల్ వరకు 161.518కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు. భూసేకరణ కోసం 6వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని కేంద్రం,రాష్ట్రం చెరిసగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 3వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామని అన్నారు. ఇప్పటికే పలు మార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశామని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యామని పనులు వేగం చేసేలా మాట్లాడామని చెప్పారు. ఉత్తర భాగం అలైన్మెంట్ లో ఎలాంటి మార్పు ఉండదని,జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందుకు కేంద్రం సహకరించాలని కోరారు.

దక్షిణ భాగం రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఆందోళన వద్దు:

దక్షిణ భాగం విషయంలో రైతుల అనవసర ఆందోళన చెందొద్దని మంత్రి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ అయిన తాను రైతుల అంగీకారం తోనే ముందుకు పోతామని తేల్చిచెప్పారు.

"నేను రైతు బిడ్డను..రైతుకు అన్యాయం జరిగితే ఊరుకుంటానా" అంటూ

త్వరలోనే ముఖ్యమంత్రి తో మాట్లాడి మంత్రుల కమిటీ వేస్తామని తనను కలిసిన రైతులకు హామీ ఇచ్చారు.

అయితే ఇటీవల పత్రికల్లో,సోషల్ మీడియాలో రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నారని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ,నిర్మాణం కోసం 45వేల కోట్ల వరకు ఖర్చు అవుతుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కట్టిన,ఇప్పుడు లక్షన్నర కోట్ల విలువ గల %ూ==% ను 7వేల కోట్లకు అమ్ముకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని,చరిత్రలో రోడ్లను అమ్ముకున్న పాపం బిఆర్ఎస్ ది మాత్రమేనని దుయ్యబట్టారు. రోడ్లు అమ్ముకున్న వాళ్లే..అబద్ధపు ప్రచారాలతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారనీ, వాళ్ల ట్రాప్ లో పడొద్దని రైతులను కోరారు. వాళ్ళు ఒక్క ఇల్లు కట్టలే,రేషన్ కార్డు ఇయ్యలే,సన్న బియ్యం ఇయ్యలే,ఇంటికి ఉచిత కరెంట్ ఇయ్యలే కానీ లక్షల కోట్లు అప్పులు మాత్రం చేసారని ఎద్దేవా చేశారు.

నితిన్ గడ్కరీ వ్యక్తిగతంగా తనను ఇష్టపడే వ్యక్తని తన పేరు చెప్పి గౌరెల్లి - భద్రాచలం హైవే,ఎల్బీనగర్ - మల్కాపురం రోడ్డు జీవో ఇచ్చారని గుర్తు చేశారు.

హైదరాబాద్ - విజయవాడ హైవే 8లేన్ల నిర్మాణ పనులు వచ్చే ఫిబ్రవరిలో ప్రారంభం అవుతాయని మరోమారు స్పష్టం చేశారు.

రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదనీ,రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అలైన్మెంట్ విషయంలో పెద్ద వాళ్ళకు ఒక న్యాయం,పేద వాళ్లకు ఒక న్యాయం ఉండదని అందులో ఎలాంటి అనుమానం అవసరం లేదని తేల్చి చెప్పారు. "నల్లగొండ బిడ్డగా..ఈ గడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోను" అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పునరుద్ఘాటించారు.



# పొన్నం ప్రభాకర్ మీద విరుచుకుపడ్డ అంజన్ కుమార్ యాదవ్

హైదరాబాద్ మంత్రి పొన్నం ప్రభాకర్ పై మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్ మండిపడ్డారు. పొన్నం ప్రభాకర్ కంటే నేను సీనియర్. జూబ్లీహిల్స్ టికెట్ హైకమాండ్ నిర్ణయిస్తుంది.. పొన్నం ప్రభాకర్ కాదు. కేసీఆర్ హైదరాబాద్లో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉండాలని మహమూద్ అలీకి ఎమ్మెల్సీ ఇచ్చి డిప్యూటీ సీఎంని, హోమ్ మినిస్టర్ని చేశాడు.. నాయిని నరసింహారెడ్డికి ఎమ్మెల్సీ ఇచ్చి హోమ్ మినిస్టర్ని చేశాడని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఒకే కుటుంబంలో ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ఎంతో మంది ఉన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయన భార్య పద్మావతి.. కోమటిరెడ్డి బ్రదర్స్. మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం, ఆయన అన్న మల్లు రవి ఎంపీ.. వివేక్ మంత్రి, ఆయన కొడుకు ఎంపీ, ఆయన అన్న ఎమ్మెల్యే. ఇలా కాంగ్రెస్ పార్టీలో చాలా మంది ఉన్నారు.. నా కొడుకు ఎంపీ అయితే, నాకు ఎమ్మెల్యే టికెట్ ఎందుకు ఇవ్వరని అంజన్ కుమార్ యాదవ్ ప్రశ్నించారు.

# అరణి శ్రీనివాస్ కు తప్పని పాత వాసనలు

తిరుపతి, అక్టోబరు 4,తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆగ్రహంగా ఉన్నట్లు కనిపిస్తుంది. వైసీపీ నుంచి వచ్చి పార్టీలో చేరినా ఆరణి శ్రీనివాసులకు తిరుపతి నియోజకవర్గం టిక్కెట్ ఇచ్చారు. టీడీపీ బలంగా ఉన్నప్పటికీ, అక్కడ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తనకు కావాలని గట్టిగా కోరినప్పటికీ పవన్ కల్యాణ్ తిరుపతి నియోజకవర్గం సీటును పట్టుబట్టి జనసేన ఖాతాలో వేసుకున్నారు. పొత్తులో భాగంగా రాయలసీమలోని తిరుపతితో పాటు రైల్వే కోడూరు నియోజకవర్గాలను ఎంచుకున్నారు. చంద్రబాబు నాయుడు కూడా నాడు పొత్తులో భాగంగా తిరుపతి సీటును జనసేనకు కేటాయించారు. దీంతో కూటమి గాలిలో ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వైసీపీ నుంచి జనసేనలోకి గతంలో చిత్తూరు ఎమ్మెల్యేగా వైసీపీలో ఉన్న ఆయన పార్టీ మారి తిరుపతి జనసేన ఎమ్మెల్యే అయ్యారు. కానీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆరణి శ్రీనివాసులు పార్టీ క్యాడర్ ను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. టీడీపీ, జనసేన క్యాడర్ ను పక్కన పెట్టి కొందరు వైసీపీ నేతలకు టచ్ లో ఉన్నారంటూ ఆరో?పణలు పలు దఫాలు ఎదుర్కొన్నారు. జనసేన నాయకులే ఆరణి శ్రీనివాసులుపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. మరొకవైపు వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలకు కూడా ధీటుగా ఆరణి శ్రీనివాసులు స్పందించక పోవడం కూడా ఆరణిపై ఆగ్రహానికి కారణమయిందంటున్నారు. ఉదయం లేచిన దగ్గర నుంచి వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానంపై ఆరోపణలు, విమర్శలు చేస్తున్నప్పటికీ పాత పరిచయాలతో ఆరణి శ్రీనివాసులు స్పందించడం లేదన్న అనుమానం పార్టీ నాయకత్వంలో వక్తమవుతుంది.. ఇటీవల తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ క్లాస్ పీకారని తెలిసింది. ఇలాగైతే ఎలా.. కూటమిలోని మూడు పార్టీల కార్యకర్తలను కలుపుకుని పోవాలని పవన్ కల్యాణ్ చెప్పారట. పాత పరిచయాలుంటే వాటిని వదిలేయాలని, జనసేనలో కొనసాగాలనుకుంటే మారాలని ఆరణి శ్రీనివాసులుకు పవన్ కల్యాణ్ ఒకింత సీరియస్ గానే చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆరణి శ్రీనివాసులు ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి చేసే విమర్శలకు స్పందిస్తున్నారనితెలిసింది. మరొకవైపు తిరుపతి నియోజకవర్గంలోని జనసేన నేతల నుంచి కూడా పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు ఆరణి శ్రీనివాసులుపై పవన్ కల్యాణ్ ఒక కన్నేసి ఉంచినట్లు సమాచారం. దీంతో వచ్చే ఎన్నికల్లో ఆరణి శ్రీనివాసులుకు టిక్కెట్ దొరుకుతుందా? అన్న డౌట్ కూడా పార్టీ నేతలే వ్యక్తం చేస్తున్నారు.

# చీరతో పట్టేసే చేప పిల్లలకు భలే డిమాండ్!

కాకినాడ, అక్టోబరు 4, గోదావరి జిల్లాలో పులసకు ఉన్న క్రేజ్ ఎంటో అందరికీ తెలిసిన విషయమే.. కానీ ఇంచుమించు ఈ సీజన్‌లో అంతే క్రేజ్ ఉన్న గోదావరి వంటకం చీరమేను..చీరతో వేటాడే ఈ చేపపిల్లల టేస్ట్ గురించి మాంస ప్రియులు చాలా గొప్పగా చెబుతారు.. గోదావరిలో లభ్యమయ్యే ఈ చీరమేను రేటు కూడా అంతే స్థాయిలో కూడా ఉంటుంది.. ఎందుకంటే ఇది అరుదుగా దొరికే సీజనల్ చీరమేను కావడం దీనికి ప్రధాన కారణం కూడా.. పూర్వ కాలంలో శేరు, తవ్వ, సోల కింద కొలిచి అమ్మే ఈ చీరమేను ఇప్పుడు కిలోల లెక్కన అమ్మకాలు సాగిస్తున్నారు.. ఒక కిలో చీరమేను రూ.3000 నుంచి రూ.4000 వరకు విక్రయాలు జరుగుతుండగా పావుకిలో చొప్పున కూడా అమ్మకాలు చేస్తుంటారు స్థానికంగా ఉన్న మత్స్యకారులు.. తాజాగా చీరమేను సీజన్ కావడంతో పుదుచ్చేరీ యానం మార్కెట్‌లో చీరమేను ను కొనేందుకు ఎగబడుతున్నారు నాన్ విజిటేరియన్స్...గోదావరిలో సెప్టెంబరు, అక్టోబర్, నవంబర్ మాసాల్లో చీరమేను అరుదుగా దొరుకుతుంది కాబట్టే దీనికి ఇంత ధర పలుకుతుందంటుంటారు చీరమేను గురించి తెలిసిన వారు.. గోదావరి ప్రవాహం ఓ వైపు, గోదావరిపై వీచే శీతల చల్లగాలులు మరోవైపు ఈ ప్రభావానికి దొందు జాతికి చెందిన చేపపిల్లలు సమూహంగా నీటి ఉపరితలంపై నురగలా తేలుతూ కదులుతుంటాయి.. నీటి అలల తాకిడికి నురగ కూడా తోడవ్వడంతో ఈసమూహాన్ని గుర్తించడం మత్స్యకారులకు చాలా తేలిక అవుతుంది. ఈ సమూహం కదలికను ముగ్గురు కలిసి చీరతో అడ్డుకుని పట్టుకుంటారు.. ఇది గట్టుపైకి తీసుకువచ్చి నీళ్లల్లో కడిగి బకెట్లలో ఉంచుతారు.. వలకు చిక్కని చిన్న చేపపిల్లలు కావడం, సమూహంగా కదలడంతో వలకు చిక్కవు గనుక ఈ చేపపిల్లలను చీరతో మాత్రమే పట్టుకునేందుకు వీలవుతుంది.. అందుకే వీటికి చీరమేను అనే పేరు వచ్చిందంటారు.. అయితే ఇప్పుడు సీడ్ నెట్ అందుబాటులో ఉండడంతో వీటితోనే చీరమేనును పట్టుకుంటున్నారు.గోదావరిలో అరుదుగా దొరికే ఈ సీజనల్ చీరమేను కోసం మాంస ప్రియులు ఎందుకు అంతగా ఎగబడతారు అంటే వీటితో చేసిన వంటకాలు అంత రుచిగా ఉంటాయని చెబుతుంటారు.. చీరమేను చింతకాయ పులుసు, చీరమేను మసాలా కూర, చీరమేనుతో కలిపి వేసిన గారెలు అబ్బో ఆ టేస్టే వేరే లెవెల్ అంటుంటారు గోదావరి ప్రజలు.. ప్రస్తుతం చీరమేను యానాం చేపలమార్కెట్‌లో దొరుకుతోంది.. ధవళేశ్వరం, అంతర్వేది, ఓడలరేవు ఇలా చాలా ప్రాంతాల్లో ఈ చీరమేను లభ్యం అవుతోంది.. కొంతమంది కిలోల లెక్కన విక్రయాలు చేస్తుండగా కొంత మంది కొలతల ప్రకారం అంటే శేరు, తవ్వ, సోల ప్రకారం కొలిచి అమ్ముతున్నారు. ఇక రోజూ జరిగే యానాం చేపల మార్కెట్‌లో నిర్వహించే వేలంపాటలో ఓ బకెట్ చీరమేను రూ.26 వేలు నుంచి రూ.28 వేలు వరకు ధర పలుకుతుండడం విశేషం.. ఇక్కడి నుంచి విదేశాలకు సైతం ప్యాక్‌చేయించుకుని తీసుకెళ్తున్నారు మాంస ప్రియులు..

# అరకు పర్యాటకులకు కారివాన్...

విశాఖపట్టణం, అక్టోబరు 4, విశాఖపట్నం పర్యాటక రంగానికి కొత్త ఆకర్షణగా 'కారవాన్' వాహనం వచ్చింది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో ప్రారంభించగా.. విశాఖపట్నానికి వాహనం చేరింది. విశాఖపట్నానికి చెందిన శివాజీ అనే వ్యాపారవేత్త రూ.1.4 కోట్లతో ఈ వాహనాన్ని సమకూర్చారు. ఏపీటీడీసీతో ఒప్పందం చేసుకున్న తర్వాత దీనిని నడుపుతారు. త్వరలో టూర్ ప్యాకేజీ వివరాలు ప్రకటిస్తారు. ఏపీటీడీసీ ఒప్పందంతో ఇది అరకులోయ, పాడేరు, లంబసింగి వంటి పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులను తీసుకెళ్తుంది.ఆంధ్రప్రదేశ్ టూరిజం ఈ కారవాన్ టూరిజంతో ఒక కొత్త మైలురాయిని చేరుకుంది. పీపీపీ పద్ధతిలో క్యారీవ్యాన్ టూరిజంను ప్రారంభించింది. విలాసవంతమైన పర్యాటకాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. విశాఖపట్నం నుండి పర్యాటక ప్రాంతాలకు వెళ్ళడానికి ఒక ప్రత్యేక కారవాన్ సిద్ధం చేశారు. ఈ కారవాన్ సౌకర్యంపై ప్రకృతి ప్రేమికులు చాలా సంతోషంగా ఉన్నారు. ఈ కారవాన్‌లో స్టార్ హోటల్ రేంజ్ సౌకర్యాలతో వివిధ ప్రదేశాలను చూసేందుకు వీలుగా ఉంటుంది. రాష్ట్ర పర్యాటక రంగానికి ఒక మంచి ప్రోత్సాహకమని చెబుతున్నారు.అయితే ఇప్పటికే వీకెండ్‌లో చిన్న, చిన్న కారవాన్లలో వెళ్లడానికి ప్రయాణికులు ఆసక్తి చూపుతున్నారు. అరకు, పాడేరు, లంబసింగి, వంజంగి, అనంతగిరి, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలకు వెళ్తున్నారు. శనివారం ఉదయం బయల్దేరి, ఆదివారం రాత్రికి తిరిగి వస్తున్నారు. ఐదు నుంచి పది మందికి సరిపడేలా, ఏడు సీట్ల కార్లు, 12 సీట్ల వ్యాన్లను కారవాన్లుగా మార్చుతున్నారు. వీటిలో నిద్రపోవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి సోఫాలు, కుర్చీలు ఉంటాయి. కొన్ని చోట్ల మనమే డ్రైవింగ్ చేసుకునే అవకాశం కూడా ఉంది. కుటుంబంతో కలిసి వెళ్లడానికి చాలా మంది ఇష్టపడుతున్నారు. పర్యటనకు వెళ్లే వారి సంఖ్యను బట్టి ఈ వాహనాలు అందుబాటులో ఉంటాయి. గాజువాక, మురళీనగర్, మధురవాడ, బీచ్ రోడ్డు ప్రాంతాల నుండి వీటిని తీసుకోవచ్చు.పర్యటనలకు వెళ్లేవారి కోసం ప్రత్యేక వాహనాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రయాణికులు తమకు నచ్చిన ఆహారాన్ని స్వయంగా వండుకోవచ్చు. ఇందుకోసం వాహనంలోనే స్టవ్, మినీ కిచెన్ ఉంటాయి. కుటుంబ సభ్యులు సరదాగా కూర్చునేందుకు బల్లలు, కుర్చీలు, పిల్లలకు ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి. మ్యూజిక్ నైట్, క్యాంప్‌ఫైర్ వంటి వినోద కార్యక్రమాలు కూడా అందిస్తున్నారు. ప్రయాణ దూరం, ఉండే రోజులను బట్టి రుసుము వసూలు చేస్తారు. వివిధ ప్యాకేజీలు కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కారవాన్‌లను కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు.. త్వరలోనే ప్యాకేజ్ వివరాలపై క్లారిటీ వస్తుందంటున్నారు.

# అఖిలకు ఎదురుదెబ్బలు



కర్నూలు అక్టోబరు 4, ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గంగుల కుటుంబం ఎటు వెళ్లింది? అఖిలప్రియ దెబ్బకు నిలబడలేకపోతున్నారా? లేక మౌనంగానే కొంతకాలం ఉండటం మంచిదని భావిస్తున్నారా? అన్నదిమాత్రం తెలియడం లేదు. పార్టీ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డి మాత్రం యాక్టివ్ గా పాల్గొనడం లేదని తెలిసింది. ఆయన తన వద్దకు వచ్చే కార్యకర్తలతో సమావేశం కావడం మినహాయించి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పర్యటనలకు ఆసక్తి చూపడం లేదని సమాచారం. అందుకే గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డి కొంత కాలం వెయిట్ చేసిన తర్వాత తిరిగి యాక్టివ్ అవ్వడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. నంద్యాల జిల్లాలో ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డిని పార్టీ నాయకత్వం ఇటీవల ప్రశ్నించిందని సమాచారం. ఆళ్లగడ్డలో 2019 ఎన్నికల్లో అప్పటి టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియను ఓడించి గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత అయితే 2019 లో జరిగిన ఎన్నికల్లో రెండు సీట్లను భూమా కుటుంబం కోల్పోయింది. ఆళ్లగడ్డలో గంగుల కుటుంబాన్ని రంగంలోకి దింపిన వైసీపీ విజయం సాధించింది. గంగుల కుటుంబం ఎప్పటి నుంచో ఆళ్లగడ్డపై పట్టు సాధించాలన్న ప్రయత్నంలో ఉంది. 1985లోనే గంగుల కుటుంబం ఆళ్లగడ్డ నుంచి గెలిచింది. ఆ తర్వాత 2019 వరకూ ఆ కుటుంబానికి గెలుపు దక్కలేదు. మూడున్నర దశాబ్దాల తర్వాత గంగుల ఇంట్లో గెలుపు బాజాలు వినిపించాయి. 2019 ఎన్నికల్లో గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి గెలుపొందారు. దీంతో భూమా కుటుంబానికి సరైన ప్రత్యర్థి గంగుల అని ప్రజలు కూడా గుర్తించినట్లయింది అయితే 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోవడంతో పాటు ఆళ్లగడ్డలోనూ గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి కూడా డీలా పడ్డారు. మొన్నటి ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఓటమి పాలయినా ఆళ్లగడ్డలో తమ గెలుపు ఖాయమని భావించారు. కానీ ఆళ్లగడ్డ ప్రజలు కూడా గంగుల బిజేంద్రనాథ్ రెడ్డిని ఓడించారు. దీంతో ఆయన ఒకింత డీలా పడ్డారని తెలిసింది. దీంతో పాటు అఖిలప్రియ భూమా కుటుంబ సభ్యుల మధ్య తలెత్తిన విభేదాలను కూడా సక్రమంగా ఉపయోగించుకోలేకపోతున్నారన్న కామెంట్స్ ఆళ్లగడ్డలో వినిపిస్తున్నాయి. గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి మరోసారి తన గెలుపు ఖాయమని, అయితే మరికొంత కాలం తర్వాత పార్టీలో యాక్టివ్ అవుతానని సన్నిహితులకు చెబుతున్నట్లు తెలిసింది. మొత్తం మీద అఖిలప్రియ దెబ్బకు గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి అండర్ గ్రౌండ్ లోకి వెళ్లారంటూ సెటైర్లు వినపడుతున్నాయి

## సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై రవీందర్ సస్పెండ్

సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ లో ఎస్సై గా పని చేస్తున్న రవీందర్ పై అధికారులు వేటు వేసారు. ఓ కేసు విచారణలో లంచం డిమాండ్ చేసి ఎస్సై రవీందర్ వేధించాడు. ఎస్సై వేధింపులతో లోకేష్ మంజీరా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయంపై లోకేష్ భార్య ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. మల్టిజోన్-ఎఎ ఐజీ ఆదేశాలతో ఎస్పీ పరితోష్ పంకజ్ విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు.

# మారనున్న ఆ 26 రోడ్లు

విశాఖపట్టణం, అక్టోబరు 4,విశాఖపట్నంలో రోడ్ల సదుపాయాలను మెరుగుపరిచే దిశగా వీఎంఆర్డీఏ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.174 కోట్లతో ఏడు రహదారులను నిర్మించనుంది. ఈ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలపగా.. వీఎంఆర్డీఏ టెండర్లను కూడా ఖరారు చేసింది. తాజాగా పనులు ప్రారంభించేందుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ రహదారులను భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ఒత్తిడిని తగ్గించేందుకు నిర్మించనున్నారు.విశాఖపట్నంలో రహదారి మౌలిక సదుపాయాలకు సంబంధించి కీలకమైన అడుగు పడింది. రూ.174 కోట్లతో ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ టెండర్లను ఖరారు చేయటంతో పాటుగా నిర్మాణ పనులను ప్రారంభించింది. 27 కిలోమీటర్ల మేరకు ఈ రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానించే జాతీయ రహదారిపై ప్రయాణీకుల రద్దీని సులభతరం చేసేందుకు ఈ రోడ్లను నిర్మించనున్నారు.భోగాపురం చుట్టుపక్కల ప్రాంతాలైన భీమిలి, ఆనందపురం, గంభీరం, అడవివరం-సోంత్యం వంటి ప్రాంతాలలో ఈ రోడ్లు నిర్మిస్తున్నారు. వీఎంఆర్డీఏ , జీవీఎంసీ, రోడ్లు, భవనాల విభాగం సంయుక్తంగా ప్రతిపాదించిన 15 రోడ్లలో.. ఈ మేరకు ఏడు రోడ్లకు ప్రభుత్వం నుండి ఆమోదం లభించింది. వీటి పనులకు వీఎంఆర్డీఏ టెండర్లను ఖరారు చేసింది. 2024లో విశాఖపట్నంలో జరిగిన సమీక్షా సమావేశంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కనెక్టింగ్ మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధికి అనుగుణంగా కనెక్టివిటీని మెరుగుపరచాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే కొన్ని నెలల క్రితం, ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా.. ప్రభుత్వం ఆమోదించింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా వీఎంఆర్డీఏ విశాఖపట్నంను అభివృద్ధి చేస్తుందని ఎఓఖీఆం చైర్మన్ ఎం. ప్రణవ్ గోపాల్ ఇటీవల వెల్లడించారు. ఇందులో భాగంగా విశాఖపట్నంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు కీలకమైన రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.మరోవైపు ఈ ఏడు రోడ్లు త్వరలో అందుబాటులోకి రాబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ప్రయాణ ఒత్తిడిని తగ్గించే ముఖ్యమైన మార్గాలు. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరగా చేరుకోవడానికి ప్రయాణికులకు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. మరోవైపు ఈ ఏడు రోడ్లను ఒకే ప్యాకేజీ కింద పూర్తిచేయాలని వీఎంఆర్డీఏను ప్రభుత్వం ఆదేశించింది. వీటి వ్యయం రూ. 100 కోట్లు దాటిన నేపథ్యంలోఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్స్ట్రక్షన్' కాంట్రాక్ట్ మోడల్ కింద ఏడు రోడ్లకు టెండర్లను ఒకే టెండర్‌గా పిలిచారు. తాజాగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు , వీఎంఆర్డీఏ అధికారులు సింహాచలం సమీపంలోని అడవివరం ప్రాంతంలో ఈ పనులకు శంకుస్థాపన చేశారు.అడవివరం - గండిగుండం.. చిప్పాడ - పోలిపిల్లి.. నేరెళ్లవలస - తాళ్లవలస.. బోయపాలెం - మంగమారిపేట.. పరదేశిపాలెం - గంభీరం.. శివశక్తి నగర్ - ఉడా హరిత ప్రాజెక్టు.. గంభీరం - హైవే.. వరకు 26 కిలో మీటర్ల మేరకు ఈ రహదారులను నిర్మించనున్నారు.

ఇక రహదారుల నిర్మాణంలో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోయేవారికి టీడీఆర్ లు ఇస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. నిర్ణీత గడువులోగా ఈ రోడ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# మాగుడు గడ్డితో ఉపాధి, ఆదాయం

అనంతపురం, అక్టోబరు 4, మాగుడు గడ్డి కొరతతో సతమతమైన ఇద్దరు రైతులు, ఉమామహేష్, నజీర్‌లు ప్రభుత్వ రాయితీతో మొక్కజొన్న ఆధారిత మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించారు. ఇది విజయవంతంగా నడుస్తూ, తమ అవసరాలు తీర్చడమే కాకుండా 20 మందికి ఉపాధి కల్పిస్తోంది. హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాల నుండి భారీ డిమాండ్ ఉంది. ఈ కేంద్రం ద్వారా రైతులు మంచి ఆదాయం పొందుతూ, కలెక్టర్ ప్రశంసలు అందుకున్నారు.ఇద్దరు రైతులు తమ పొట్టేళ్లకు మేతకు మాగుడు గడ్డి కోసం ఇబ్బందిపడ్డారు. ఇతర ప్రాంతాల్లో గడ్డి కోసం తిప్పలుపడ్డారు. అప్పుడు స్థానికంగానే ఉత్పత్తి చేయాలనే ఆలోచనతో, ప్రభుత్వ రాయితీతో యంత్రాలు కొని, మొక్కజొన్న ఆధారిత మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పుడు వారు దానిని విజయవంతంగా నడుపుతూ.. ఈ కేంద్రం ద్వారా కేవలం తమ అవసరాలు తీర్చుకోవడమే కాదు మరో 20 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వీరు కూడా ఉపాధి, ఆదాయం పొందుతున్నారు.మాగుడు గడ్డి కోసం మొక్కజొన్న పంటను కోతకు రాకముందే పాల కంకి దశలోనే రైతుల నుంచి కొనుగోలు చేస్తారు. మొక్కజొన్న ఎకరా పంటను రూ.30 వేల నుంచి రూ.42 వేలకు తీసుకుంటారు. ఈ మొక్కజొన్న పంటను యంత్రాల సాయంతో నూర్పిడి చేస్తారు. అనంతరం దీనికి కొన్ని పోషకాలు కూడా కలుపుతారు.. దానిని మాగుడు గడ్డి బేల్స్‌గా మారుస్తారు. ఈ దీనిని పశువులు, పొటేళ్లకు దాణాగా వినియోగిస్తారు. ఈ మాగుడు గడ్డిని టన్ను రూ.6,500 నుంచి రూ.7 వేల వరకు ధర పలుకుతుంది.విడపనకల్లు మండలం కరకముక్కలకు చెందిన ఉమామహేష్, పాల్తూరుకు చెందిన నజీర్ మాగుడు గడ్డి ప్రాధాన్యతను గుర్తించారు. వారు ఆరు యంత్రాలు, మూడు ట్రాక్టర్లు కొనుగోలు చేసి, ఏడాదిలో పది నెలలపాటు మాగుడు గడ్డిని ఉత్పత్తి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.1.20 కోట్లు పెట్టుబడి పెట్టగా, రూ.45 లక్షలు రాయితీగా వచ్చింది. ప్రస్తుతం వారు నెలకు రూ.1.20 లక్షలు రుణ ఈఎంఐ చెల్లిస్తున్నారు. దీనితోపాటు, నెలకు రూ.1.5 లక్షలు నిర్వహణ ఖర్చుల కోసం వెచ్చిస్తున్నారు.ఈ మాగుడు గడ్డికి డిమాండ్ కూడా ఉంది.. హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, శ్రీకాళహస్తి, నెల్లూరు వంటి ప్రాంతాల్లోని రైతులు ఆర్డర్లు పెట్టి మరీ కొనుగోలు చేస్తున్నారు. దీనిని పశువులు, జీవాల మేతకు ఉపయోగించుకుంటున్నారు. అంతేకాదు అనంతపురం జిల్లా కలెక్టర్ కూడా ఈ మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రం గురించి తెలిసి రైతులను అభినందించారు. తాము గతంలో పశువుల, జీవాల మేత విషయంలో ఇబ్బంది పడ్డామని.. ఈ సమస్యకు పరిష్కారంగా ఇలా మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రం దిశగా ఆలోచన చేశామన్నారు. తమ ప్రయత్నం ఫలించిందని.. ఈ మాగుడు గడ్డి ఒక బేల్ రెండు నెలలకుపైగా నిల్వ ఉంటుందని.. ఒకవేళ బేల్ విప్పితే వారం మాత్రమే వాడుకోవచ్చని తెలిపారు రైతులు. మొత్తం మీద ఇద్దరు రైతులకు వచ్చిన వినూత్న ఆలోచనతో వారు అవసరాలు తీరడంతో పాటుగా ఆదాయం కూడా వస్తోంది.. అలాగే మరికొందరికి ఈ కేంద్రం ద్వారా ఉపాధి కూడా కల్పిస్తున్నారు.

# మంత్రులకు ఫుల్ క్లాస్

విజయవాడ, అక్టోబరు 4, కారణాలు ఏమైనా కావచ్చు కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారా? అసెంబ్లీ సమావేశాల్లో కావాలనే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారా? ఇకపై వారి నోటికి కళ్లెం వేయాల్సిందేనా? కేబినెట్ భేటీ తర్వాత సీఎం చంద్రబాబు మంత్రులకు ఏం చెప్పారు? నోరు జారిన ఎమ్మెల్యేలకు తాళం వేయాల్సిందేనని ఎందుకన్నారు? ఇవే ప్రశ్నలు చాలామంది ఎమ్మెల్యేలను వెంటాడుతున్నాయి. బాబు క్లాస్ వెనుక, ఇక వారికి నోళ్లకు తాళం. శుక్రవారం కేబినెట్ భేటీ తర్వాత సీఎం చంద్రబాబు మంత్రులతో కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో కొందరు ఎమ్మెల్యేలు ఇష్టానుసారంగా మాట్లాడారు.

ఒకానొక దశలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేస్థాయికి వెళ్లారు. వెంటనే వాళ్లని పిలిపించుకుని మరీ క్లాస్ పీకారు. కేబినెట్ భేటీ తర్వాత కూడా ఇదే విషయంపై రియాక్ట్ అయ్యారు సీఎం చంద్రబాబు. ఇష్టానుసారంగా మాట్లాడే సభ్యులను నియంత్రించాల్సిన బాధ్యత జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులదేని తేల్చిచెప్పారు. ఇన్‌ఛార్జి మంత్రులకు-శాసనసభ్యులకు మధ్య సమన్వయం ఉండాల్సిందేనన్నారు. అది ఎక్కడో మిస్సవుతుందన్నారు. ఆ విషయాన్ని చాలామంది మంత్రులు మర్చిపోయినట్లు ఉన్నారంటూ క్లాస్ తీసుకున్నారు. ఇన్‌ఛార్జుల మంత్రులదే బాధ్యత. జిల్లాల్లో పాలనా వ్యవహారాలు చూడటానికి ఇన్‌ఛార్జి మంత్రులు అవసరం లేదన్నారు. అందుకు కలెక్టర్లు ఉన్నారని అన్నారట. ఎమ్మెల్యేలతో సమన్వయం, పొలిటికల్ మేనేజ్‌మెంట్, కూటమి పార్టీల మధ్య సమన్వయం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులకు జిల్లాలో ఎమ్మెల్యేలపై నియంత్రణ లేకపోతే ఎలాని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో కొందరు ఎమ్మెల్యేలు తెలిసో తెలియకో పరిధులు దాటి ఉండవచ్చని, అలా జరగకుండా చూడాల్సింది ఇన్‌ఛార్జి మంత్రులేనన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఫ్లోర్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమని, ఆ బాధ్యత ఇన్‌ఛార్జి మంత్రులు తీసుకోవాలన్నది సీఎం మాట. మంత్రులు వారి వారి శాఖలకు సంబంధించి విపక్షాల నుంచి ఎలాంటి విమర్శలు రాకుండా చూసుకోవాలన్నారు. ఒకవేళ వస్తే వెంటనే వెంటనే కౌంటర్ ఇచ్చేదిగా ఉండాలన్నారు. మంత్రులు తాము ఇన్‌ఛార్జులుగా ఉన్న జిల్లాలకు ఆటో డ్రైవర్లకు ఆర్థికసాయం పంపిణీ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. కేబినెట్ సమావేశానికి నలుగురు మంత్రులు రాలేదు.

వారిలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ జ్వరంతో బాధపడుతుండడంతో రాలేదు. మరో ఇద్దరు టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్ విదేశీ పర్యటనలో ఉన్న విషయం తెల్సిందే. సీఎం చంద్రబాబు.. మంత్రులకు క్లాస్ తీసుకున్న విషయం తెలియగానే కొందరు ఎమ్మెల్యేలు రకరకాలుగా ఆఫ్ ద రికార్డులో చర్చించుకుంటున్నారు. మొత్తానికి ఓవరాల్‌గా పరిశీలిస్తే ఇన్ ఛార్జ్ మంత్రులకు సీఎం చంద్రబాబు ఫుల్ రైట్స్ ఇచ్చినట్టు కనిపిస్తోంది

# పెళ్లయిన ఆరు రోజులకే యువతి ఆత్మహత్య

కరీంనగర్ ప్రేమ పెళ్లి చేసుకున్న ఆరు రోజులకే యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండిలో విషాదం నింపింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామ శివారులోని ఒడ్డెర కాలనీకి చెందిన అల్లెపు గంగోత్రి(22), అదే కాలనీకి చెందిన సంతోష్ ప్రేమించుకున్నారు. పెద్దల సమక్షంలో సెప్టెంబరు 26న పెళ్లి చేసుకున్నారు. దసరా పండగ సందర్భంగా ఈ నెల 2న గంగోత్రి భర్తతో కలిసి పుట్టినింటికి వచ్చింది. ఆ రోజు రాత్రి భోజనం చేస్తున్న సమయంలో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. అనంతరం సంతోష్ భార్యతో కలిసి తన ఇంటికి వెళ్లారు. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత గంగోత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కాగా భర్తతో జరిగిన గొడవతో మనస్తాపానికి గురవడం, అత్తింట్లో ఏదైనా జరగడం వల్ల తన కూతురు బలవన్మరణానికి పాల్పడి ఉంటుందని మృతురాలి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు....

# గూగుల్ కు అడ్డంకులు... సీఎం సీరియస్

విశాఖపట్టణం, అక్టోబరు 4, విశాఖ నగర అభివృద్ధిపై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. అందులో భాగంగా దిగ్గజ ఐటి సంస్థలు విశాఖకు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ప్రధానంగా ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకుంది. ఏపీ ప్రభుత్వం భూమిని కేటాయించేందుకు కూడా సిద్ధపడింది. అయితే గూగుల్ సెంటర్ కు ఇవ్వనున్న భూమికి సంబంధించి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. భూసేకరణను వ్యతిరేకిస్తూ కొంతమంది కోర్టులో కేసులు వేశారు. అయితే రైతులకు తెలియకుండా తప్పుడు కేసులు వేసినట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో కూటమి ప్రభుత్వం కఠిన చర్యలకు దిశగా అడుగులు వేస్తోందిఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా చంద్రబాబునువిశాఖ కలెక్టర్ హరేందిర ప్రసాద్ విమానాశ్రయంలో కలిశారు. గూగుల్ డేటా సెంటర్ భూసేకరణ పురోగతి, ఆ ప్రాంత రైతుల అభిప్రాయాలను సీఎం చంద్రబాబుకు కలెక్టర్ వివరించారు. అయితే రైతుల ముసుగులో కొంతమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కేసులు వేసినట్లు చంద్రబాబు తెలుసుకున్నారు. ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు ఆటంకాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రైతులకు సంబంధం లేకుండానే వారి పేర్లతో కేసులు వేయడం.. అందులో చనిపోయిన ఓ రైతు పేరు ఉండడం పై తీవ్రంగా పరిగణించాలని చంద్రబాబు ఆదేశించారు.మరోవైపు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావునిర్వాసితుల తరుపున కొన్ని అంశాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు ఉద్యోగాలు, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్, ఇంటి నిర్మాణానికి మూడు సెంట్లు స్థలం డిమాండ్ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లారు గంటా శ్రీనివాసరావు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. భూసేకరణకు సంబంధించి ఒకసారి పరిహారం ప్రకటించిన తర్వాత.. దాన్ని పెంచడం ఎక్కడ జరగదని.. ఇక్కడ రైతుల విజ్ఞప్తిని తప్పకుండా పరిగణలోకి తీసుకుందామని సీఎం హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే రైతుల ముసుగులో వైసీపీ నేతలు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును అడ్డుకుంటున్న విషయంపై మాత్రం చంద్రబాబు సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. మరి వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

## ముత్యాలపాడు దళితవాడలో బగ్గుమన్న పాత కక్షలు

## ఇరువర్గాల ఘర్షణలో ఇద్దరికి తీవ్ర గాయాలు

గూడూరు – తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం ముత్యాలపాడు దళితవాడ లో అర్థ రాత్రి పాత కక్షలు భగ్గుమన్నాయి.ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యక్తిగత వివాదాల నేపథ్యంలో రెండు వర్గాల వారు మద్యం మత్తులో కర్రలు,రాళ్లతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ ఘర్షణలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు... ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. గత కొంతకాలంగా ఇరు వర్గాల మధ్య వివాదాలు నడుస్తున్నాయి. ఈ పాత కక్షలు ఎంతవరకు దారి తీస్తాయో అనే అనుమానాలతో దళితవాడ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

# స్థానిక వ్యూహాల్లో కమలం నేత లు

హైదరాబాద్, అక్టోబరు 4, తెలంగాణలో స్దానిక సంస్దల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుండి ప్రధాన రాజకీయ పార్టీలు గెలుపు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. స్థానిక ఎన్నికలంటే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందనే టాక్ ఉన్నప్పటికీ, మేమెక్కడా తగ్గేదే లేదంటున్నాయి బిజేపి ,బీఆర్ ఎస్ పార్టీలు. ముఖ్యంగా బిజేపి ఈసారి లోకల్ వార్ లో సత్తా చాటేందుకు సర్వశక్తులు ఒడ్డుతోంది. అర్బన్ ప్రాంతాల్లోనే పట్టుందనేది కేవలం రూమర్లు మాత్రమే , బిజేపి బలం గ్రామిణ ఓటర్లేనని నిరూపించేందుకు ఇప్పటికే క్యాడర్ ను సన్నద్ధం చేస్తోంది.తెలంగాణ బిజేపికి 8 మంది ఎమ్మెల్యేలు, మరో 8 మంది ఎంపీలు ఉన్నారు.ఎనిమిది మంది ఎమ్మెల్యేలలో ఏడుగురు గ్రేటర్ బయట గెలిచినవారే. ఎనిమిది ఎంపీల విషయానికి వస్తే , వీరు గెలిచిన పార్లమెంట్ నియోజకవర్గాలు ఎక్కువ గ్రామిణ ప్రాంతాలున్న నియోజకవర్గాలే. ఇది చాలదా మా గెలుపు ఏ స్దాయిలో ఉంటుందో చూపించడానికి అంటోంది కమలం పార్టీ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ స్దానిక సంస్దల ఎన్నికల్లో పోటీ చేస్తాం. గ్రామస్దాయి సర్పంచ్ నుండి జిల్లా స్దాయి జెడ్ పీటిసీ వరకూ బిజెపి అభ్యర్దులను పోటీకి దించడంతోపాటు, కాంగ్రెస్ ,బిఆర్ ఎస్ ను అధిగమించి , నెంబర్ వన్ స్దానాలు మేమే సాధిస్తామంటున్నారు ఆ పార్టీ కీలకనేతలు.బిజేపికి గ్రామిణ ప్రాంతాల్లో బలమైన క్యాడర్ ఇప్పటి వరకూ లేదు. క్షేత్రస్దాయిలో బలమైన నాయకులు లేరు.

ప్రకటించిన స్దాయిలో అభ్యర్దులను ఈ స్దానిక సంస్దల ఎన్నికల్లో పోటీకి దింపాలన్నా, అంతలా సై అంటూ దూకే అభ్యర్దులు ఇప్పటి వరకూ లేరు. బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పగ్గాలు చేపట్టిన తరువాత , పార్టీలోకి వలసలు ఆహ్వానించినా, బిజేపి తలుపులు ఓపెన్ చేసి పెట్టినా, ఆశించిన స్దాయిలో పార్టీలోకి చేరికలు కనిపించలేదు. మరీ ముఖ్యంగా జిల్లా, గ్రామిణ స్దాయిలో బలమైన క్యాడర్ చేరిన దాఖలాలు లేవు.కానీ బిజేపి లెక్కలు మాత్రం మరోలా ఉన్నాయి. తెలంగాణలో గతంలో జరిగిన స్దానిక ఎన్నికల్లో బిజేపికి 8మంది ఎమ్మెల్యేలు, 8మంది ఎంపీలు లేరు. అందులోనూ పార్టీకి దగ్గరైన రూరల్ ఓటింగ్ ఈ స్దాయిలో లేదు. ఇదే ధీమా కమలం పార్టీలో కనిపిస్తోంది. స్దానిక ఎన్నికల్లో గతంతో కంటే మా బలం పెరిగింది, ఇప్పుడు నెంబర్ గేమ్ లో మేము గెలుస్తామంటోంది. తెలంగాణ రూరల్ ఏరియాలో 38శాతం ఓటు బ్యాంక్ మాదేనంటూ కమలం పార్టీ కాన్పిడెన్స్ తో ఉంది.ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ఇప్పటికే రెండు దశలుగా స్దానిక ఎన్నికల వ్యూహాలపై వర్క్ షాపులు నిర్వహించింది బీజేపి. అంతేకాదు గ్రామిణ ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుందంటే అది కేంద్రం ఇచ్చే నిధులతోనే అనే విషయాలను బలంగా ఓటర్లకు చెప్పే ప్రయత్నం చేస్తోంది. ఈ సారి బిజేపికి అవకాశం ఇస్తే గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామనే అంజెడాతో ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్దమైయ్యింది.

కేంద్రం ఇచ్చే నిధులను గ్రామాల అభివృద్ధికి వాడకుండా, రాష్ట్ర ప్రభుత్వాలు దారిమళ్లిస్తున్నాయని ఆరోపిస్తోంది. తాము అధికారంలోకి వస్తే గ్రామాలు, మండలాలు, జిల్లా స్దాయి వరకూ గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామని, అవినీతికి తావులేని పాలన అందిస్తామని క్షేత్రస్దాయిలో వినత్న ప్రచారానికి శ్రీకారం చుట్టింది.అంతేకాదు , కాంగ్రెస్ , బిఆర్ ఎస్ లో సీటు దక్కని అభ్యర్దులను పార్టీలోకి ఆహ్వానించి , బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా ముందుకు వెళు తోంది తెలంగాణ బిజేపి. ఇదిలా ఉంటే వచ్చే అంసెబ్లీ ఎన్నికల్లో బిజేపి నుండి ఎమ్మెల్యే సీటు ఆశించే? అభ్యర్దులను సైతం అవసరమైతే జెడ్పీటీసీ లుగా ఈ ఎన్నికల్లో పోటీలో నిలిపేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# అక్రమ మద్యంపై ఎక్సైజ్ శాఖ నిఘా

హైదరాబాద్, అక్టోబరు 4, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది.సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 9 నుండి నామినేషన్లు స్వీకరిస్తారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. అక్రమ మద్యం రవాణాను అడ్డుకునేందుకు తెలంగాణ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అప్రమత్తమైంది. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం రాకుండా ప్రత్యేక నిఘా పెట్టింది. మద్యం దుకాణదారులకు నియమావళిపై అవగాహన కల్పిస్తూ, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగరా మోగింది. మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ రెడీ అయ్యింది. ఈ నెల అనగా అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని ఎన్నికల సంఘం తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నగదు, మద్యం రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు, అబ్కారీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఎక్కడికక్కడ ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అబ్కారీ శాఖ కీలక ప్రకటన చేసింది..తెలంగాణలో సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో అబ్కారీ శాఖ అలర్ట్ అయ్యింది.

రాష్ట్రంలో అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికలు రచిస్తున్నారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల నుండి తెలంగాణలో అక్రమంగా మద్యం ప్రవేశించకుండా చూడటం కోసం సరిహద్దుల్లో ఉన్న అన్ని తపాలా, పోలీస్, ఎక్సైజ్ స్టేషన్లను అలర్ట్ చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 34 ఎక్సైజ్ జిల్లాల పరిధిలోని.. 139 పోలీస్ స్టేషన్లలో గుడుంబా తయారీ, అమ్మకం, సరఫరా మీద ప్రత్యేక నిఘా పెట్టారు. దీంతో పాటుగా ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ కు నల్లబెల్లం మద్యం, ఇతర అక్రమ మద్యం రాకుండా తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి అక్రమ మద్యం రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

ఇందుకోసం జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నారుఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో.. అబ్కారీ శాఖ అధికారులు.. మద్యం దుకాణదారులను అలర్ట్ చేస్తున్నారు. అక్రమ మద్యం అమ్మకం వల్ల తలెత్తే సమస్యలు, ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పిస్తున్నారు. నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం మాత్రమే దుకాణాలను తాత్కాలికంగా మూసి వేస్తామని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తెలంగాణలోని మొత్తం 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎలక్షన్ జరగనుంది. అక్టోబర్ 9న నామినేషన్ల ప్రక్రియతో మొదలయ్యే ఎన్నికల సమరం.. నవంబర్ 11వ తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు ప్రక్రియతో ముగియనుంది. సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి.

## అడ్డదిడ్డంగా హోర్డింగులు

## బాధ్యతలేని వ్యవహారాలు.

## ప్రమాదాలు జరుగుతాయనే ఆలోచన లేదు

హైదరాబాద్ షేక్ పేట ఫ్లైఓవర్ కింద పాదచారులు రోడ్డు దాటడానికి ఉన్న మార్గాన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ హోర్డింగులతో మూసివేసారు. ఇక్కడి నుంచి రోడ్డు దాటే వెళ్లి అవకాశం లేకపోతే.. యూటర్న్ నుంచి తిరిగి రావాలంటే కనీసం అర కిలోమీటర్ దూరం ఉంటుంది.పోలీసులు, మునిసిపల్ అధికారులు వీటిమీద దృష్టి సారించడంలేదు.

# కొండాపూర్ సర్వేనెంబర్ 59లో హైడ్రా కూల్చివేతలు



హైదరాబాద్ కొండాపూర్ సర్వే నెంబర్ 59 లో హైడ్రా కూల్చివేతలు ప్రారంభించింది. ఇటీవల సుప్రీంకోర్టు లో ప్రభుత్వానికి అనుకూలమైన తీర్పు రావడంతోటి శనివారం ఉదయం నుంచి బిక్షపతి నగర్ లోఉన్న నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. రెండున్నర దశాబ్దాల నుంచి ఈ భూమిపైన వివాదం నడుస్తూ ఇటీవల కాలంలో సుప్రీంకోర్టులో ఈ స్థలం ప్రభుత్వందే అని తీర్పు రావడంతో స్థలం స్వాధీనం చేసుకుంది. సర్వే నెంబర్ 59లో ఉన్న 36 ఎకరాల స్థలాన్ని 12 మంది రైతుల ఆధీనంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కూల్చివేతల విషయం తెలిసిన స్థానికులు భారీగా అక్కడకు చేరుకొని ఆందోళన చేసారు.

# ఓటు బ్యాంకును తేల్చనున్న స్థానిక ఎన్నికలు

హైదరాబాద్, అక్టోబరు 4, స్దానిక ఎన్నికల సమరానికి ప్రధాన పార్టీలు తెరవెనుక కసరత్తులు వేగవంతం చేశాయి. పదునైన వ్యూహాలతో స్థానిక ఎన్నికల బరిలో సత్తా చాటేందుకు సిద్దమయ్యాయి. అయితే ఈసారి ఎన్నికలు కాస్త వైవిధ్యంగా కనిపిస్తున్నాయి. బీసీలకు 42శాతం రిజర్వేషన్లతో ప్రజాక్షేత్రంలోకి అధికార కాంగ్రెస్ అడుగుపెడుతోంది. మీరేంతో.. మీకంత.. అంటూ బిసిలను ఐక్యం చేసి, గంపగుత్తగా ఓట్లు సాధించే ప్రయత్నాలు గట్టిగానే చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే అసెంబ్లీలో? బిసి రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం, తరువాత గవర్నర్ గ్రీన్ సిగ్నల్, అక్కడి నుండి రాష్ట్రపతి వద్ద వెయిటింగ్ వరకూ కాంగ్రెస్ పాచిక చేరింది. ఇప్పుడు బంతి రాష్ట్రపతి కోర్టులో ఉంది. ఇలా మా?దేం తప్పులేదు, మేము బిసిలకు చేయాల్సిందంతా చేస్తున్నాం, అడ్డుపడుతున్నది బిజేపినే అంటూ బిసిలకు బిజేపిని దూరం చేసే ప్రయత్నం చేస్తోందనేది పొలిటికల్ టాక్. అంతేకాదు బిసిలకు 42శాతం రిజర్వేషన్ల ఆధారంగా స్దానిక ఎన్నికల్లలో సీట్లు కేటాయిస్తూ గెజిట్ కూడా విడుదల చేసింది. తెలంగాణ వ్యాప్తంగా 31 జిల్లాల్లో , 565 మండలాల్లో స్దానిక ఎన్నికలు జరగబోతున్నాయి. కొత్త రిజర్వేషన్ల కేటాయింపు తరువాత ఏ కులాలకు తాజాగా సీటు కేటాయింపులు ఎలా ఉన్నాయంటే..ప్రధానంగా జెడ్పీ చైర్ పర్సన్ తాజా లెక్కలు పరిశీలిస్తే బీసీలకు 41.93శాతం , ఎస్సీలకు 19.35, ఎస్టీలకు 12.90 , ఓసీలకు 25.80 శాతం సీట్లు కాటాయించింది. జిల్లాల వారీగా రిజర్వేషన్లు చూస్తే ఖమ్మ జిల్లా జడ్పీ చైర్మెన్ ఎస్టీ అభ్యర్థికి, ములుగు జడ్జీ చైర్మెన్ ఎస్టీ మహిళకు కేటాయించారు. నల్గొండ జడ్పీ చైర్ పర్సన్ ఎస్టీ మహిళకు, వరంగల్ ఎస్టీ, హన్మకొండ , జనగామ జడ్పీలు ఎస్సీ మహిళకు కేటాయించారు. జోగులాంబ గద్వాల్ , రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి జిల్లాల జెడ్పీ చైర్ పర్సన్ పదవులు ఎస్సీ మహిళ, సంగారెడ్డి ఎస్సీ కోటా, జయశకంకర్ భూపాలపల్లి, కరీంనగర్ , కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలు బిసి అభ్యర్దులకు కేటాయించారు.నిర్మల్ , నిజామాబాద్ , సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్ జడ్జీలు బీసిలకు కేటాయించారు.మహబూబ్ నగర్ , మంచిర్యాల , నాగర్ కర్నూల్ , వనపర్తి , యాదాద్రి భువనగిరి జడ్పీలు బీసీ మహిళ ఇచ్చారు. ఆదిలాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, నారాయణపేట జడ్పీలు ఓసీ మహిళ కేటాయించారు. భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, మహబూబాబాద్ , మెదక్ జడ్పీలు ఓసీ జనరల్ కు ఇచ్చారు. ఇలా స్దానిక ఎన్నికల్లో కీలకంగా మారిన జెడ్పీ చైర్ పర్సన్ స్దానాలో మీరెంతో , మీకంత అనే రూల్ ఫాలో అయ్యింది అధికార కాంగ్రెస్ ప్రభుత్వం.

ఓటు బ్యాంకును తేల్చనున్న స్థానిక ఎన్నికలు

రాబోతున్న స్దానిక సంస్దల ఎన్నికలే తెలంగాణలో అన్ని పార్టీలకు ఆయువుపట్టులాంటివి. స్దానికంగా బలమైన కే?డర్ ను ఏర్పాటు చేసుకోవడంతోపాటు , సర్పంచ్ లు, ఎంపీటీసిలు, జెడ్ పీటీసీలలో ఎక్కువ సీట్లు దక్కించుకోవడం ద్వారా ఓటు బ్యాంక్ ను మరింత బలో?పేతం చేసుకోవడానికి ఈ ఎన్నికలే సరైన అవకాశం. ఈ ఎన్నికల్లో గెలుపు లెక్కల ఆధారంగానే మరో మూడేళ్ల తరువాత అసెంబ్లీ, పార్లమెంట్ ఫలితాలు ఆధారపడి ఉంటాయి. స్దానిక ఎన్నికల్లో గెలిచిన అభ్యర్దులే ఆయా పార్టీలు అధికారం చేపట్టడంలో క్షేత్ర స్దాయిలో కీలకంగా వ్యవహరిస్తారు. స్దానిక సంస్దల ఎన్నికలే తెలంగాణలో రెండేళ్ల కాంగ్రెస్ పాలకు కొలమానంగా ఆ పార్టీ భావిస్తోంది. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే పరిష్కరిస్తుందనే నమ్మకం కల్పించామనే ధీమాతో ఉంది. గత పదేళ్ల అధికారంలో లేకపోవడంతో కాంగ్రెస్ కు క్యాడర్ దూరమైయయింది. కేవలం కాంగ్రెస్ విధేయులు మాత్రమే పార్టీలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో సాధ్యమైనంత ఎక్కవ మంది ప్రజాప్రనిధులు కాంగ్రెస్ నుండి గెలిస్తే వారితో వచ్చే క్యాడర్ పార్టీకి బలంగా మారుతుందని అంచానా వేస్తోంది.అందులోనూ 42శాతం బిసి రిజర్వేషన్ సానుకూలంగా ప్రభావం చూపుతుందని భావిస్తోంది రేవంత్ సర్కార్. ఎన్ని అడ్డంకులు వచ్చినా కాంగ్రెస్ చిత్తశుద్ధి చూపించిందనే నమ్మకం జనాల్లోకి వెళ్లిందని, బీసీలంతా తమకే ఓటేస్తారనే బిసి మంత్రులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పించడం కూడా అనుకూల ఫలితాలు వస్తాయని భావిస్తోంది. రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నాలకు బోనస్ వంటి అంశాలపై కూడా చాలా ఆశలు పెట్టుకుంది. ఇవన్నీ స్దానిక ఓటర్లపై ప్రభావం చూపే అంశాలు. ఈ ఎన్నికల్లో సత్తా చాటి ప్రతిపక్షాలకు గట్టి బదులివ్వాలని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ.బీఆర్ఎస్ కూడా తామేం తక్కువ తినలేదంటూ స్దానిక పోరుకు సిద్దంగా ఉంది. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాల సాధిస్తే క్యాడర్ లో కొత్త జోష్ వస్తుందని నమ్ముతోంది. కాంగ్రెస్ సర్కార్ పై వ్యతిరేకత వచ్చిందనేది నిరూపించే ఎన్నికలు ఇవేనని గులాబీ నేతలు భావిస్తున్నారు. గల్లీ ఎన్నికలైనా.. ఢిల్లీ ఎన్నికలైనా కేసీఆర్ మళ్లీ రావాలని కోరుకుంటున్నారనేది ఈ ఎన్నికల ఫలితాల ద్వారా నిరూపించాలని ఉవ్విళ్లూరుతున్నారు. బిజెపి కూడా క్షేత్రస్దాయిలో తమ బలాన్ని పరిక్షించుకోవడానికి, లోకల్ గా పార్టీకి చికిత్స చేయడానికి స్దానిక ఎన్నికలే సరైన వేదికగా భావిస్తోంది. పార్టీలో సమన్వయ లోపంతో మంచిఫలితాలు రావడంలేదని భావనలో ఉంది. ఆ లోపాలను స్దానికంగా సరిచేసుకోవాలని, ప్రత్యర్దులకు గట్టి సమాధానం ఇవ్వాలని భావిస్తోంది. 8 ఎంపీలు గెలిచిన మాకు 35శాతం ఓటు బ్యాక్ ఉంది. రూరల్ సైడ్ మా బలం పెరిగింది.

స్దానిక పోరులో బిజేపి నంబర్ వన్ లో ఉంటుందని కమలం నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే తాజా?గా మారిన బీసీ లెక్కల ప్రకారం బీసీలు ఏ పార్టీవైపు ఉంటారనేదాన్నిబట్టే, ఆయా పార్టీల గెలుపు లెక్కలు ఆధారపడి ఉంటాయని రాజకీయనిపుణులు అంచనా వేస్తున్నారు.

## భూ భారతితో సీలింగ్ భూముల

## సమస్యకు పరిష్కారం

నల్గొండ, అక్టోబరు 4, సూర్యాపేట జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల రైతులు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న భూ సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభించబోతుంది. వారు ఎదుర్కొంటున్న సీలింగ్ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ధరణి పోర్టల్ వల్ల వచ్చిన చిక్కులు తొలగిపోనున్నాయి. దాదాపు 3 వేల ఎకరాల భూమి రైతుల చేతుల్లోకి రానుంది. ధరణి పోర్టల్ వల్ల తలెత్తిన సమస్యకు భూభారతి చట్టంతో పరిష్కారం లభించడమే కాక.. రైతులకు పట్టాలు వచ్చేందుకు మార్గం సుగమం అయ్యింది.ధరణి పోర్టల్ వచ్చాక సూర్యాపేట జిల్లా, నూతనకల్, మద్దిరాల మండలాల్లోని పలు సర్వే నంబర్లలో ఉన్న 1800 ఎకరాల భూములతో పాటుగా మరో 1200 ఎకరాల భూములను సైతం ధరణి పోర్టల్‌లో సీలింగ్ కింద నమోదు చేశారు. దీంతో రెండు మండలాల్లోని 9 గ్రామాల్లో ఈ భూములు సాగు చేసుకుంటున్న రైతులు.. చాలా సంవత్సరాల నుంచి రైతు బంధు, క్రాప్ లోన్లు అందక ఇబ్బంది పడ్డారు. వీటిల్లో 1,842 ఎకరాల భూమి కేవలం ముగ్గురి పేరు మీదే ఉంది.నిజాం కాలలో ఎర్రబాడు దొరగా పేరు పొందిన జెన్నారెడ్డి ప్రతాపరెడ్డికి.. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో లక్షన్నర ఎకరాల భూమి ఉండేది. అయితే తెలంగాణ సాయుధ పోరాట సమయంలో జెన్నారెడ్డికి చెందిన వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచారు. అలానే 1972లో భూసంస్కరణలు అమల్లోకి రావడంతో.. చట్ట ప్రకారం ఆ కుటుంబం వద్ద ఉండాల్సిన భూములు మాత్రమే ఉన్నాయి. మిగిలిన భూములన్ని రైతులకు పంచారు.అయితే అప్పటి రెవెన్యూ రికార్డుల్లో.. పట్టాదారు కాలమ్‌లో ప్రతాపరెడ్డి భార్య, కొడుకుల పేర్లు రాగా.. కాస్తుదారు కాలమ్‌లో మాత్రం ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతుల పేర్లు వచ్చాయి. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల ఈ రైతులు సాగు చేసుకుంటున్న భూములు సీలింగ్ కిందకు పోయాయి. కారణం.. ధరణి పోర్టల్‌లో కాస్తుదారుల పేర్లు తొలగించారు.కేవలం ఈ భూములకు పట్టాదారులుగా ప్రతాపరెడ్డి కొడుకులు శ్యాంసుందర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, ఆయన భార్య సుభద్రమ్మ పేర్లు వచ్చాయి. ఇక వీరిలో కూడా ఒక్క శ్యాంసుందర్‌రెడ్డి పేరు మీదనే 1,533 ఎకరాల భూమి నమోదు అయ్యింది. సుధీర్‌రెడ్డి పేరు మీద 174 ఎకరాలు, సుభద్రమ్మ పేరు మీద135 ఎకరాల భూమి రికార్డుల్లోకి ఎక్కింది.అయితే గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి పోర్టల్‌లో ఎంజాయ్‌మెంట్ కాలం ఎత్తి వేశారు. కేవలం పట్టాదారు కాలం మాత్రమే ఉండటంతో.. ఈ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పాస్ పుస్తకాలు లభించ లేదు. దీంతో వారు అన్ని ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారు. తమ సమస్యను పరిష్కరించి పాస్ బుక్కులు ఇవ్వాలంటూ అధికారుల చుట్టూ తిరిగినా లాభం లేకుండా పోయింది.అయితే వీరి సమస్యకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి ద్వారా పరిష్కారం లభించింది. భూభారతిలో ఎంజాయ్మెంట్ కాలమ్‌ను పునరుద్ధరించారు. దీంతో ఈ మండలాల రైతులకు పట్టాలు ఇచ్చేందుకు అవకాశం లభించింది. ఈ క్రమంలో ప్రభుత్వ ఆదేశాలతో సోమవారం నుంచి నూతనకల్, మద్దిరాల మండలాల్లో సర్వే చేపట్టనున్నారు. ఇందుకోసం మొత్తం 16 టీంలను ఏర్పాటు చేశారు. ఒక్కో మండలంలో8 టీమ్‌లు 45 రోజుల పాటు సర్వే చేయనున్నాయి.

# కల్తీ మద్యం తయారీ గుట్టు రట్టు

అన్నమయ్య ములకలచెరువులో కల్తీ మద్యం తయారీ వ్యవహారం బయటపడింది. విజయవాడ, విశాఖ, తమిళనాడుకు చెందిన తొమ్మిది మంది ముఠాగా ఏర్పడి, ఓ భవనంలో కల్తీ మద్యం తయారు చేస్తున్నారు. స్పిరిట్, కెమికల్స్తో మద్యం తయారు చేసి బ్రాండెడ్ సీసాల్లో నింపి, పాల వ్యాన్లో బెల్టు షాపులకు తరలిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి రూ.1.75 కోట్ల విలువైన మద్యాన్ని సీజ్ చేసి 9 మందిని అరెస్ట్ చేశారు.

# ఒకే కాలనీకి ఐదు పేర్లు...

మెదక్, అక్టోబరు 4, సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని ఒక చిన్న కాలనీ కులాల కుమ్ములాటలతో వార్తల్లో నిలిచింది. మొదట వినాయక నగర్‌గా ఐక్యంగా ఉన్న కాలనీ, ఆ తర్వాత కులాల ఆధిపత్యంతో విడిపోయింది. కేవలం 25 ఇళ్లు ఉన్న ఆ కాలనీ ఇప్పుడు రెడ్డి, ఆర్యవైశ్య, యాదవ, ముదిరాజ్, విశ్వకర్మ ఎన్‌క్లేవ్‌లుగా పలు పేర్లతో దర్శనమిస్తోంది. ఈ కుల పిచ్చి ఎక్కడికి పోతుందో అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలో ఉన్న ముట్రాజ్‌పల్లి రోడ్డు పక్కన ఉన్న కాలనీ వింత ఘటనతో వార్తల్లో నిలిచింది. కేవలం 25 ఇళ్లు ఉన్న ఒక చిన్న కాలనీ ఆరు పేర్లతో దర్శనమిస్తోంది. కాలనీ ఏర్పడిన కొత్తలో అందరూ కలిసికట్టుగా 'వినాయక నగర్' అని పేరు పెట్టుకున్నారు. మొదట అందరిలో ఐకమత్యం వెల్లివిరిసింది. కానీ.. కాలం గడిచేకొద్దీ లోపల దాగి ఉన్న కుల పిచ్చి మెల్లమెల్లగా బయటపడింది. ఆ కాలనీలో 70 శాతం మంది ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో ఆ అహంకారంతో వారు కాలనీ ప్రవేశ ద్వారం వద్ద తమ కులం పేరుతో ఒక బోర్డు పెట్టారు.దీంతో మిగిలిన 30 శాతం కుటుంబాలకు చెందినవారు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఏంటండీ ఇది.. మేము కూడా ఇక్కడే ఉంటున్నాం కదా? మాకు కూడా ఇళ్లు ఉన్నాయి. మీరు మీ కులం పేరుతో మాత్రమే బోర్డు పెడితే ఎలా..? మాకు కులం పేరు ఉంది కదా..?' అంటూ నిలదీశారు. అయితే.. మెజారిటీ కుటుంబాలు తమ పంతం వదలలేదు. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ఐక్యమత్యం మాయమైంది.ఇక ఆ తర్వాత ఎవరికి వారుగా కులాల పేర్లతో బోర్డులు పెట్టడం మొదలుపెట్టారు. ఒక పక్క 'వినాయక నగర్' అని పాత బోర్డు ఉండగానే.. దాని పక్కనే కొత్త బోర్డులు వెలిశాయి. రెడ్డి ఎన్‌క్లేవ్, ఆర్యవైశ్య ఎన్‌క్లేవ్, యాదవ్స్ ఎన్‌క్లేవ్, ముదిరాజ్ ఎన్‌క్లేవ్, విశ్వకర్మ ఎన్‌క్లేవ్ ఇలా ఐదు కులాల పేర్లతో ఐదు కొత్త బోర్డులు పెట్టారు. కేవలం 25 ఇళ్లు ఉన్న కాలనీకి ఇప్పుడు ఐదు పేర్లు. ఈ ఘటన గజ్వేల్‌లో ఒక వింత అయిపోయింది. 'ఈ కాలనీకి వెళ్లాలంటే ఏ అడ్రస్ చెప్పాలి?' అని చర్చించుకుంటున్నారు.

మీ కులాన్ని బట్టి ఏదో ఒక వైపునకు వెళ్లండి అని సమాధానం వస్తున్నట్లు స్థానికులు వ్యంగ్యంగా చెబుతున్నారు.ఈ సంఘటనను చూసిన కొందరు 'ఈ కుల పిచ్చి ఫీక్స్‌లో ఉంది. ఎక్కడ చూసినా, ఏ పనిలో చూసినా కులాల ప్రస్తావన వస్తోంది. ఇళ్ల పేర్లను కూడా వదలడం లేదు' అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చిన్న కాలనీలో జరిగిన ఈ సంఘటన కులాల మధ్య ఉన్న విభేదాలను, కులగజ్జి ఎంత లోతుగా పాతుకుపోయిందో మరోసారి నిరూపించింది

# ఆదాయంలో ఏపీ జోరు..

**జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు**
**సెప్టెంబర్‌లో రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు**
**నికర జీఎస్టీ రాబడి రూ.2,789 కోట్లుగా నమోదు**
**గతేడాదితో పోలిస్తే 7.45 శాతం పెరిగిన నికర రాబడి**
**పెట్రోలియం వ్యాట్‌తో ఖజానాకు రూ.1,380 కోట్ల ఆదాయం**
**వృత్తిపన్ను వసూళ్లలో 43.75 శాతం భారీ వృద్ధి**
**తొలి ఆరు నెలల్లో రూ.26,686 కోట్లకు చేరిన మొత్తం రాబడి**

ఏపీ ఆదాయార్జనలో సరికొత్త రికార్డులను సృష్టిస్తూ ఆర్థికంగా పటిష్ఠమైన పునాదులపై పయనిస్తోంది. ప్రత్యేకించి 2025 సెప్టెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలాన్ని స్పష్టం చేస్తోంది. అంచనాలను మించి రాబడి నమోదు కావడం, వాణిజ్య పన్నుల శాఖ పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది.సెప్టెంబర్‌లో రికార్డు స్థాయి వసూళ్లుఈ ఏడాది సెప్టెంబర్‌లో రాష్ట్రానికి నికర జీఎస్టీ రూపంలో రూ.2,789 కోట్ల ఆదాయం రాగా, స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.3,653 కోట్లుగా నమోదయ్యాయి. 2024 సెప్టెంబర్‌తో పోల్చి చూస్తే నికర రాబడి 7.45 శాతం పెరిగింది. ఇది రాష్ట్ర ఆర్థిక చరిత్రలో ఓ మైలురాయిగా అధికారులు అభివర్ణిస్తున్నారు. రాష్ట్ర జీఎస్టీ (ఎస్‌జీఎస్‌టీ) రూపంలో రూ.1,185 కోట్లు, ఐజీఎస్‌టీ సర్దుబాటు ద్వారా మరో రూ.1,605 కోట్లు ఖజానాకు చేరాయి. రాష్ట్రంలో వస్తు వినియోగం పెరగడంతో పాటు, పన్నుల సేకరణలో అధికారులు కఠినంగా వ్యవహరించడమే ఈ వృద్ధికి కారణమని ప్రధాన వాణిజ్య పన్నుల శాఖ అధికారి ఎ. బాబు తెలిపారు.ఇతర పన్నుల రాబడిలోనూ వృద్ధిజీఎస్టీతో పాటు ఇతర పన్నుల వసూళ్లలోనూ ఏపీ ప్రభుత్వం గణనీయమైన ప్రగతిని సాధించింది. పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూపంలో సెప్టెంబర్‌లో రూ.1,380 కోట్ల ఆదాయం వచ్చింది. గత మూడు నెలలుగా పెట్రోల్ అమ్మకాలు నిలకడగా పెరగడమే ఇందుకు దోహదం చేసింది. మరోవైపు వృత్తిపన్ను వసూళ్లలో ఏకంగా 43.75% వృద్ధి నమోదవడం విశేషం. రాష్ట్రంలో వాణిజ్య కార్యకలాపాలు, ఉద్యోగిత పెరిగిందనడానికి ఇది సూచికగా నిలుస్తోంది.తొలి ఆరు నెలల్లో ఆశాజనక ఫలితాలుప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు తొలి ఆరు నెలల కాలంలో రాష్ట్రానికి అన్ని పన్నుల రూపంలో కలిపి మొత్తం రూ.26,686 కోట్ల ఆదాయం సమకూరింది. గత ఏడాది ఇదే సమయానికి వచ్చిన రూ.25,373 కోట్లతో పోలిస్తే ఇది గణనీయమైన పెరుగుదల. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో కొన్ని తగ్గింపులు ప్రకటించినప్పటికీ, రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ సమర్థవంతమైన పనితీరుతో రాబడి తగ్గకుండా చూసుకోగలిగింది.

# 420 కోట్లు తాగేశారు

హైదరాబాద్, అక్టోబరు 4, తెలంగాణలో బతుకమ్మ, దసరా పెద్ద పండుగలు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ ఆడిన తర్వాత ఒకరోజు గ్యాప్ తో దసరా వస్తుంది. కొన్ని సందర్భాలలో రెండు రోజుల గ్యాప్ వస్తుంది. అరుదైన సందర్భాలలో సద్దుల బతుకమ్మ తర్వాత మరుసటి రోజు దసరా నిర్వహిస్తుంటారు. దసరా అనేది తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగ. ఈ పండుగకు అందరి ఇళ్లల్లో సందడి వాతావరణం ఉంటుంది. పిల్లాపాపలతో కళకళలాడుతూ ఉంటుంది.దసరా రోజు విందు వినోదాలు విపరీతంగా జరుగుతూ ఉంటాయి. ప్రతి ఇంట్లోనూ మాంసాహారం ఉంటుంది. మాంసాహారం తో పాటు మద్యం.. ఇతర శీతల పానీయాలను కూడా తీసుకుంటారు.. సాధారణంగా తెలంగాణ పల్లెల్లో దసరా నాడు మద్యం విక్రయాలు అధికంగా ఉంటాయి. అయితే ఈసారి మద్యం అమ్మకాలు భారీగా జరిగినట్టు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. దసరా అక్టోబర్ 2 న రావడంతో.. ఆరోజు మద్యం దుకాణాలను మూసివేశారు. దీంతో అక్టోబర్ 1న భారీగానే మద్యం విక్రయాలు జరిగాయి. సెప్టెంబర్ 30న కూడా భారీగానే అమ్మకాలు చోటుచేసుకున్నాయి. సెప్టెంబర్ 30న దాదాపు 333 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. అక్టోబర్ 1న 86 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. మొత్తంగా 419 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయని అధికారులు అంటున్నారు.ఈసారి స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ విడుదల కావడం.. చాలామంది ఆశావాహులు పోటీలో ఉండడంతో దసరా నాడు విందులు వినోదాలు అధికంగా జరిగాయని తెలుస్తోంది. అందువల్లే మద్యం విక్రయాలు గతంతో పోల్చి చూస్తే ఎక్కువగా జరిగాయని అధికారులు అంటున్నారు. బీర్ల విక్రయాలు అధికంగా ఉండగా.. తర్వాతి స్థానంలో విస్కీ.. తర్వాత బ్రాందీ.. ఇక మిగతా స్థానాలలో ఇతర మద్యం రకాలు ఉన్నాయి.మద్యంతోపాటు మాంసం విక్రయాలు రికార్డు స్థాయిలో జరిగాయి. గాంధీ జయంతి అయినప్పటికీ చాలామంది మాంసాన్ని వినియోగించారు. గ్రామీణ ప్రాంతాలలో గొర్రెపోతులను, మేకపోతులను వధించారు. తెలంగాణలో పెద్ద పండుగ కావడంతో పోలీసులు కూడా చూసి చూడనట్టు వ్యవహరించారు. నగరాలు, పట్టణ ప్రాంతాలలో మాత్రమే పోలీసులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాలలో మాత్రం మాంసం విక్రయాలు యధావిధి గానే సాగడం విశేషం.

## కొండపూర్లో దాదాపు రూ. 3600కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా
## 36 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు తోగించిన హైడ్రా

హైదరాబాద్, అక్టోబర్ 04: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్లో దాదాపు రూ.3600 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయానికి సమీపంలోని సర్వే నంబర్ 59లో 36 ఎకరాల ప్రభుత్వ భూమిని ఉంది. ఆ భూమిని కొంతమంది కబ్జా చేశారు. ఈ విషయమై హై కోర్టు తీర్పు మేరకు శనివారం ఆక్రమణల తొలగింపును హైడ్రా చేపట్టింది. అందులో తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించిన హైడ్రా. భారీ బందోబస్తు మధ్య అక్కడ షెడ్డులను తొలగించిన హైడ్రా. ప్రభుత్వ భూమి చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు పెట్టారు.

# రేవంత్ పై ప్రశాంత్ కిషోర్ అక్కసు ఎందుకు

హైదరాబాద్, అక్టోబరు 4, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తే ఒక అర్థం ఉంది. కేటీఆర్ విమర్శలు చేస్తే దానికో పరమార్థం ఉంది. హరీష్ రావు ఆరోపణలు చేస్తే దాని వెనుక ఒక కారణం ఉంది. కానీ రేవంత్ మీద ప్రశాంత్ కిషోర్ ఆరోపణలు చేయడం.. తీవ్రస్థాయిలో మండిపడడం.. అన్నిటికంటే మించి ఓడిస్తానని శపదాలు చేయడం నిజంగా తెలంగాణ, బీహార్ రాజకీయాలలో సంచలనం సృష్టిస్తున్నాయి.బీహార్ లో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రశాంత్ కిషోర్ జన్ సూరజ్ అనే పార్టీని ఏర్పాటు చేశారు. ఆ పార్టీ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ తనకు మాత్రమే సాధ్యమైన రాజకీయ వ్యూహాలను అమలు చేస్తున్నారు. యూట్యూబ్ ఛానల్స్ కు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. దీనికి తోడు జాతీయ న్యూస్ చానల్స్ లో ముఖాముఖిలలో పాల్గొంటున్నారు. తాజాగా ఓ జాతీయ న్యూస్ ఛానల్ నిర్వహించిన ముఖాముఖిలో ప్రశాంత్ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై ఆయన మాట్లాడారు.బీహార్ రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికల్లో జన్ సూరజ్ పార్టీ పోటీ చేస్తోంది. మేము ఈ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించబోతున్నాం. అధికార పార్టీ మీద.. ప్రతిపక్ష పార్టీ మీద బీహార్ ప్రజలు తీవ్ర అగ్రహంతో ఉన్నారు. అటువంటి వారికి మా పార్టీ ఒక ప్రత్యామ్నాయంగా ఉంది. కచ్చితంగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం. బీహార్ రాష్ట్రంపై ఉన్న వలస అనే ముద్రను చెరిపి వేస్తాం. మా వంతు అభివృద్ధిని చేసి చూపిస్తామని" ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు..ఇంటర్వ్యూ మధ్యలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ ప్రస్తావన వచ్చినప్పుడు ప్రశాంత్ కిషోర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు." బీహార్ ప్రజలను రేవంత్ కించపరిచి మాట్లాడారు. తెలంగాణ డిఎన్ఏ, బీహార్ రాష్ట్ర డిఎన్ఏ గురించి చాలా దారుణమైన వ్యాఖ్యలు చేశారు. అటువంటి వ్యక్తిని కచ్చితంగా ఓడించాలి. ఆయనను ఓడించడానికి నేను కచ్చితంగా తెలంగాణ వెళ్తాను. ఈ విషయంలో రాహుల్ గాంధీ అడ్డుపడినా ఒప్పుకోను.

చివరికి నరేంద్ర మోడీ చెప్పినప్పటికీ వెనుకాడను. బీహార్ ప్రజల అస్తిత్వాన్ని దెబ్బ కొట్టే విధంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి పై ఖచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటానని" ప్రశాంత్ కిషోర్ పేర్కొన్నారు. ప్రశాంత్ కిషోర్ మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియోలను గులాబీ అనుకూల సోషల్ మీడియా గ్రూపులు విపరీతంగా సర్క్యులేట్ చేస్తున్నాయి. గతంలో ప్రశాంత్ కిషోర్ గులాబీ పార్టీకి పనిచేశారు. ఆ సమయంలో ఆయన ఇచ్చిన సలహాలను గులాబీ పార్టీ పట్టించుకోలేదు. పైగా మల్లన్న సాగర్, ఇతర ప్రాజెక్టులను ప్రశాంత్ కిషోర్ సందర్శించడం అప్పట్లో చర్చకు దారి తీసింది.

# ట్రాఫిక్ పోలీసులు ఆర్టీవో అధికారులు ఇబ్బందులు పెడితే మా దృష్టికి తీసుకురండి

గుంటూరు.. ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్,ఎమ్మెల్యే గల్లా మాధవి,నగర మేయర్ కోవెలమూడి నాని, కూటమి నాయకులు ప్రారంభించారు.పెమ్మసాని మాట్లాడుతూ ఆటో డ్రైవర్ ఒక కుటుంబాన్ని ఏ విధంగా సురక్షితంగా ఇంటికి చేరుస్తారో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని కూడా సురక్షితంగా ముందుకు నడిపిస్తున్నారని అన్నారు.

వైసీపీ ప్రభుత్వం లో 15 వేలు రూపాయలు ఇచ్చారు కానీ రోడ్లు గుంతలు మయం చేశారు. ఆ ప్రభుత్వం ఇచ్చే 15 వేలు ఆటో రిపేర్ కి సరిపోయేది కాదు. ట్రాఫిక్ పోలీసులు ఆర్టీవో అధికారులు ఇబ్బందులు పెడితే మా దృష్టికి తీసుకురండి. రాష్ట్ర బడ్జెట్ లో 60 వేల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలకు కేటాయిస్తున్నారు. నగరంలో బ్రిడ్జి నిర్మాణాలు జరుగుతున్నాయి ట్రాఫిక్ ఇబ్బందులు రానున్న రోజుల్లో ఉండవు. ఆటో డ్రైవర్లు కు కొన్ని ప్రాంతాల్లో విశ్రాంతి గదులు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కట్టండి. గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం మధ్య వ్యత్యాసం గుర్తించండని అన్నారు.

## మేమున్నాం నీకు ఏమీ కాదు భరోసా కల్పించిన సీఐ.



రామగుండం .గోవరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి విఠల్ నగర్ చెందిన వృద్దురాలు ఈరోజు తన పిల్లలు పట్టించుకోవడం లేదు అని వాళ్లకు నేను భారంగా ఉండటం ఎందుకు అని మనస్థాపం చెంది గోదావరి నదిలో దూకి చనిపోవాలని నిర్ణహించుకొని ఆటో ఎక్కి డ్రైవర్ కి గోదావరి నది వద్దకు వెళ్ళాలి నేను చనిపోతా అని తెలపగ ఆటో డ్రైవర్ పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకురాగా రిసెప్షన్ సిబ్బంది వృద్దురాలు ను ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి కి కల్పించగా సీఐ వృద్ధురాలుకు నీకు మేము ఉన్నాం నీ పిల్లలు పట్టించుకోకపోయినా మాతో ఉంచుకుంటాం, చనిపోవడం సమస్య కాదు అని చెప్పి విఠల్ నగర్ ప్రాంతం లోని ఒక ప్రజా ప్రతినిధి మాట్లాడి వాళ్ళ ఇల్లు, కుటుంబం సభ్యుల వివరాలు తెలుసుకొని ఎస్ఐ అనూష ని, బ్లూ క్లోట్స్ సిబ్బంది నీ పంపించి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

## తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో భారీ డ్రగ్స్ పట్టివేత

సంగారెడ్డి తెలంగాణ - కర్ణాటక అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు సంగారెడ్డి జిల్లా మద్గి గ్రామ శివారు ఎక్సైజ్ అధికారులు అక్రమంగా తరలిస్తున్న 46 కిలోల నైట్రోజెఫమ్ మత్తు పదార్థాలను గోవా నుండి హైదరాబాద్ వస్తున్న ట్రావెల్స్ బస్సులో స్వాధీనం చేసుకున్నారు. గుల్బర్గాలో ఓ వ్యక్తి బస్సులో వేశాడని వాటిని హైదరాబాద్‌లో తీసుకుంటారని డ్రైవర్ పోలీసులకు తెలిపారు. వీటి విలువ రూ. 73,12,50 ఉంటుందని అంచనా. డ్రైవర్‌ను అరెస్టు చేసి బస్సును స్వాధీనం చేసుకున్నారు.

# 25 కిలోల బియ్యం 100 అందజేత.

రామగుండం : కుమారుడి పుట్టిన రోజునా మంచాన పడి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సంపత్ కుటుంబనికి 25 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు అందచేసిన యూట్యూబ్ అమేజింగ్ స్టార్ వేములు అశోక్.. స్థానిక హనుమాన్ నగర్ కి చెందిన మామిడి సంపత్ ఆక్సిడెంట్ తో మంచాన పడిన విషయం నీడ ద్వారా అందరికి తెలిసినదే.వీరి ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఈ రోజు న్యూ ఇండియా పార్టీ రాష్ట్ర నాయుకులు, యూట్యూబ్ అమేజింగ్ స్టార్ వారి కుమారులు నిపుణ్ రాజ్ కెనడా పుట్టిన రోజు సందర్బంగా సంపత్ కుటుంబనికి 25 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు నీడ ఆధ్వర్యంలో లో అందచేయడం జరిగినది.. ఈ సందర్బంగా వేముల అశోక్ మాట్లాడుతూ వీరి దీనగాద కి చెలించి ఈ సహాయం నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ చెప్పిన వెంటనే చేశామని.. ఇక ముందు కూడా ఇద్దరు ఆడపిల్లలు ఉన్న కుటుంబనికి అన్నగా అండగా ఉంటామని తెలిపారు..ఈ కార్యక్రమం లో నీడ అధ్యక్షులు రమేష్ గౌడ్, వేముల అశోక్, యూట్యూబ్ కళాకారుడు మేకల శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# విజయనగరం జిల్లాలో భారీ వర్షాలు
# పోటెత్తిన వాగులు, వంకలు

విజయనగరం ఉమ్మడి విజయనగరం జిల్లాలో నిన్నటి నుంచి ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి నదులు, వాగులు, వంకలు పోటెత్తాయి.కొన్నిచోట్ల కాలువలు, చెరువులకు గండ్లు పడ్డాయి. లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలు నీట మునిగాయి. ప్రధానం గా పత్తి, మొక్కజొన్న, వరి పంటల కు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. విద్యుత్ శాఖపైనా తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో వందల ఎకరాల్లో వరి, అరటి, కూరగాయ పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా.

## చెరువులో పల్టీ కొట్టిన భారీ క్రేన్

మేడ్చల్ సరూర్ నగర్ చెరువు వద్ద దుర్గామాత విగ్రహాల నిమజ్జనంలో పెను ప్రమాదం తప్పింది. విగ్రహం నిమజ్జనం చేస్తుండగా క్రేన్ పల్టీ కొట్టింది. అదృష్టవశాత్తు చెరువులో పడటంతో పెను ప్రమాదం తప్పింది. రోడ్డు వైపు పడితే పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరిగే అవకాశం వుండేది. అనుభవం లేని సర్వీసెస్కు టెండర్ అప్పగించడంతో సరూర్ నగర్ చెరువు వద్ద క్రేన్ పల్టీ కొట్టింది. గత వినాయక నిమజ్జనంలో కూడా ఇదే కంపెనీకి చెందిన క్రేన్కు ప్రమాదం జరిగింది. అనుభవం లేని మెయింటెనెన్స్ కూడా లేని సిటీ క్రేన్ సర్వీసెస్కు అధికారులు కాంట్రాక్ట్ అప్పగించారు. ఒకే కంపెనీకి వివిధ చోట్ల కాంట్రాక్టులు ఇచ్చినట్లు సమాచారం

### ఆరు మంది పేకాటరాయుళ్లు అరెస్టు

రాచకొండ మీర్ పెట్ పోలీస్ స్టేషన్ పరిధి బడంగ్ పెట్ అన్నపూర్ణ కాలనీలో పేకాట శిబిరం పై ఎల్బీనగర్ ఎస్ ఓ టి, మీర్ పెట్ పోలీసులు దాడి చేసారు. ఆరు మంది పేకాటరాయళ్లను అరెస్ట్ చేసారు. రూ 313400, 9 మొబైల్స్ స్వాధీనం చేసున్నారు. మీర్ పెట్ లో పేకాట శిబిరం నిర్వహిస్తున్న సికింద్రాబాద్ కి చెందిన ముజీబ్ పరారీలో వున్నాడు.

# ఆటో డ్రైవర్ల కోసం ఒక యాప్ తయారు చేసి బుకింగ్ లు వచ్చేలా చేస్తాం.

## డ్రైవర్ల సేవ కార్యక్రమంలో ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు









డబ్బులు ఖాతాలో పడ్డాయో లేవో చూసుకోవాలని డ్రైవర్లను కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు

డబ్బులు పడ్డాయంటూ తమ సెల్ ఫోన్లల్లో వచ్చిన బ్యాంక్ మెసేజీలను చూపించిన లబ్దిదారులు

ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్ తెస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన

చంద్రబాబు, ముఖ్యమంత్రి

కూటమి పాలనలో ప్రజల కష్టాలు తీరాయి. సంక్షేమం దరిచేరింది.

ఆటో డ్రైవర్ల కోసం ఒక యాప్ తయారు చేసి బుకింగ్ లు వచ్చేలా చేస్తాం.

ఆటో స్టాండుకు వెళ్లి పడిగాపులు పడే అవసరం లేకుండా టెక్నాలజీ ద్వారా సహకారం అందిస్తాం.

ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ల భవిష్యత్తు కోసం పనిచేస్తాం.

ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి యాప్ ద్వారా మీకు అవకాశాలు దొరికేలా చేస్తాం.

ఆటో, మాక్సి క్యాబ్, క్యాబ్ డ్రైవర్లందరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది..

మీకు మంచి చేసిన కూటమి ప్రభుత్వం గురించి పది మందికి చెప్పండి.

ప్రజలంతా ఆనందంగా ఉండటమే కూటమికి కావాల్సింది.

ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆర్ధిక సాయం డ్రైవర్ల ఖాతాల్లో పడ్డాయి.

ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా ఇవాళ ఆటో డ్రైవర్లు, మాక్సీ క్యాబ్, క్యాబ్ డ్రైవర్లకు పండుగ.

గతంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. డబ్బులన్నీ రిపేర్లకే సరిపోయేవి... జరిమానాలు కూడా వేసి వేధించారు.

2024లో జరిగిన ఎన్నికలు నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. 94 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది.

ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో ఈ స్ట్రైక్ రేట్ ఇంకా పెరగాలి.

16 నెలల క్రితం వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి. పాలన ఎక్కడికక్కడ ఆగిపోయింది.

2,90,669 మంది డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.436 కోట్లు జమ చేశాం.

ఏ ఒక్కరికి డబ్బులు జమ కాకపోయినా రిపోర్టు చేస్తే అర్హతను బట్టి ఖాతాలో వేస్తాం.

స్త్రీశక్తి పథకం ద్వారా కూటమి ప్రభుత్వం మహిళలకు స్వేచ్ఛ ఇచ్చింది.

ఆటో డ్రైవర్ కుటుంబంతో కలిసి ఇవాళ వేదిక వరకూ వచ్చాను... వారి కుటుంబం కష్ట సుఖాలను తెలుసుకున్నాను.

గత పాలకులు అస్సలు పట్టించుకోకపోవటంతో రోడ్లన్నీ గుంతలు పడ్డాయి.

రాష్ట్రంలో 23 వేల కిలోమీటర్ల మేర మరమ్మతులు చేసి గుంతలు లేని రోడ్లను తయారు చేశాం.

అన్నా క్యాంటీన్లలో రూ.5కే ఆహారం పెడుతున్నాం. మధ్యాహ్నం పిల్లలకు సన్న బియ్యంతో భోజనం పెడుతున్నాం.

పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను కూడా గత పాలకులు నడవనీయలేదు.

విజయవాడలో 90 శాతం వాహనాలు సీఎన్జీ ఇంధనంతోనే నడుస్తున్నాయి.

వచ్చే రోజుల్లో అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేలా ప్రణాళికలు చేస్తున్నాం.

గతంలో పెద్ద ఎత్తున జరిమానాలు విధించేవారు... జరిమానాలు భారంగా కాకుండా చూస్తాం.

ఆటో, మాక్సి, క్యాబ్ డ్రైవర్లు క్రమశిక్షణగా ఉండాలి. ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించవద్దు... ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఉంటాయి.

క్రమశిక్షణగా ఉండి, ప్రజలకు సౌకర్యం కల్పించండి. తద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది.

ఆటోలను దశలవారీగా ఈవీలుగా మార్చేందుకు ప్రభుత్వం సహకరిస్తుంది.

రాష్ట్ర పునర్నిర్మాణం, సుపరిపాలను కేవలం 16 నెలల్లోనే తెచ్చాం.

యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలో అందరికీ ఉచిత ఆరోగ్య భీమా కల్పించాం.

25 లక్షల వరకూ పేదలకు ఉచిత వైద్య సేవలు అందుతాయి.

కేంద్రం అమలు చేసిన జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది.

మన సంస్కృతిలో భాగమైన పండుగల్ని అంతే ఉత్సాహంతో చేసుకోవాలి.

16 నెలల క్రితం వరకూ పరదాలు కట్టుకుని, గోతులు తవ్వారు.

ప్రజల్ని భయంలో ఉంచారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు.

పేదల సంక్షేమంలోనూ డబ్బులు బొక్కేసిన వాళ్లు రాజకీయానికి పనికిరారు.

ఇలాంటి దుష్టశక్తులు రాకుండా, ప్రజలకు చెడు జరక్కుండా కాపాడుకోవాలి

అదే మనకు ఈ దసరా, దీపావళి పండుగల పాఠాలు. మనకు ఇక ఈ వైకుంఠపాళి వద్దు

ఆ దుష్టులు మళ్లీ వస్తే అన్నీ పీకేస్తాడు. అందుకే అలాంటి వారి పాలన మనకు వద్దు.

డబుల్ ఇంజిన్ సర్కారుతోనే కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అభివృద్ధి.

# తన పెళ్లికి రావాలని లోకేష్ కు ఓ అభిమాని ఆహ్వానం

## అభిమాని ఇంట ప్రత్యక్షమైన యువనేత నారా లోకేష్

## ఆనందంతో పొంగిపోయిన పెళ్లి కుమార్తె కుటుంబం



అమరావతి: తాను ఎంతటిస్థాయిలో ఉన్నా అభిమానులు, పార్టీ కార్యకర్తల కోసం ఎందాకైనా వెళ్లే నైజం యువనేత నారా లోకేష్ సొంతం. లోకేష్ లోని ఆ విలక్షణమైన వ్యక్తిత్వమే లక్షలాదిమంది యువతను ఆయనకు అభిమానులుగా మార్చింది. తమ పెళ్లికి రావాలని ఓ మహిళా అభిమాని పంపిన ఆహ్వానాన్ని మన్నించిన లోకేష్ శనివారం అకస్మాత్తుగా వారి ఇంట ప్రత్యక్షం కావడంతో ఆ అభిమాని నోట మాటరాలేదు. యువగళం ద్వారా లక్షలాదిమంది యువతీయువకుల్లో చైతన్యాన్ని రగిల్చి జగన్మోహన్ రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించడంలో యువనేత నారా లోకేష్ పాదయాత్ర కీలకపాత్ర పోషించింది. యువగళంలో భాగంగా 2023 ఆగస్టు 20వతేదీన యువనేత నారా లోకేష్ విజయవాడ నగరంలో నిర్వహించిన పాదయాత్రకు నభూతో నభవిష్యత్ అన్నవిధంగా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఆరోజు విజయవాడలో లోకేష్ ప్రారంభించిన పాదయాత్ర మరుసటిరోజు (21-3-2023) తెల్లవారుజామున 3.30గంటల వరకు కొనసాగింది. అర్ధరాత్రి వేళలో సైతం వేలాదిమంది ప్రజలు రోడ్లవెంట నిలబడి యువనేతకు బ్రహ్మరథం పట్టారు. విజయవాడ మొగల్రాజపురానికి చెందిన భవానీ (భవ్య) అనే యువతి ఆనాటి పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొని సంఘీభావం తెలిపింది. యువగళం యాత్ర ద్వారా లోకేష్ అభిమానిగా మారిన భవ్య... తన పెళ్లికి విచ్చేసి ఆశీర్వదించాలంటూ ఇటీవల మంత్రి నారా లోకేష్ కు ఆహ్వానపత్రిక పంపించారు. శనివారం రాత్రి గన్నవరం ఎయిర్ పోర్టు సమీపంలోని ఓ కళ్యాణ మండపంలో భవ్య వివాహం జరగనుంది. బిజీ షెడ్యూలు ఉన్నప్పటికీ మంత్రి లోకేష్ శనివారం మధ్యాహ్నం మొగల్రాజపురంలోని తన అభిమాని భవ్య ఇంటికి వెళ్లి ఆమెకు ఆశీర్వచనాలు అందజేశారు. అకస్మాత్తుగా అభిమాన నేత లోకేష్ తమ ఇంటికి రావడంతో భవ్యతోపాటు ఆమె తల్లిదండ్రులు నాగుమోతు రాజా, లక్ష్మి ఆనందంతో పొంగిపోయారు. యువనేత లోకేష్ ను చూసి వారి ఉద్వేగానికి గురయ్యారు.





# మహిళలు నిలదొక్కుకునేందుకు అండగా ఉంటాం

## స్వర్ణలత అనే మహిళ ఆటోలో ప్రయాణించిన లోకేష్

## మహిళల సమస్యలపై చొరవ చూపుతున్న లోకేష్ కు కృతజ్ఞతలు





అమరావతి: విజయవాడలో ఆటోడ్రైవర్ సేవలో పథకం ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సుమారు 11.5 కి.మీ.లు ఆటోలో ప్రయాణించారు. ఉండవల్లి నివాసం నుంచి ప్రకాశం బ్యారేజి, విఎంసి ఆఫీసు, కాళేశ్వరరావు మార్కెట్, ఏలూరు లాకులు, సీతంపేట గేటు, సింగ్ నగర్ ఫ్లైఓవర్, డాబాకొట్టు సెంటర్ మీదుగా మాకినేని బసవపున్నయ్య స్టేడియంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్వర్ణలత అనే మహిళకు చెందిన ఆటోలో ప్రయాణించిన లోకేష్... ఆమెతో ముచ్చటిస్తూ కుటుంబ నేపథ్యం, ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాల వివరాలను వాకబు చేశారు. తాము విజయవాడ ఆటోనగర్ లో నివాసం ఉంటున్నామని, మహిళను అయినప్పటికీ తన భర్త నమ్మకంతో తనను ఈ వృత్తిలో ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. 2014లో నాడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు శిక్షణ పొందానని, బాబు గారి చేతులమీదుగానే షి ఆటోలను మాకు అందజేశారని ఆమె తెలిపింది. తమ కుమార్తె సిఎ చదువుతోందని, కుమారుడు ఆర్మీలో చేరాలని ఆసక్తిగా కనబరుస్తున్నాడని చెప్పింది. ప్రస్తుతం పెట్రోలు ఖర్చులు పోను నెలకు పదివేల వరకు సంపాదిస్తున్నానని తెలిపింది. ఎక్కువగా తమ ఆటోలో మహిళలే ప్రయాణిస్తుంటారని చెప్పింది. మహిళల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడంలో మీరు చూపుతున్న చొరవకు హ్యాట్సాప్ అని లోకేష్ కు స్వర్ణలత కృతజ్ఞతలు తెలిపారు. ఆటోడ్రైవర్ సేవలో





పథకం కింద ప్రభుత్వం రూ.15వేలు అందజేస్తున్నందుకు ఆమె సంతోషం వ్యక్తం చేశారు. భార్యాభర్తలిద్దరూ చెరొక పని చేసుకుంటే కుటుంబాన్ని సాఫీగా నడపవచ్చని చెప్పిన మంత్రి లోకేష్.. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు.

# వందేళ్ల ముందు చూపు కేసీఆర్ ది అయితే, మంద బుద్ధి కాంగ్రెస్ పార్టీది

రెండేళ్లుగా టిమ్స్ ఆసుపత్రులను పడావు పెట్టిన చేతగాని సీఎం రేవంత్

వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ లను పూర్తి చేసి, వినియోగంలోకి తేవడంలో ప్రభుత్వం ఫెయిల్

కేసీఆర్ మీద కక్షతో ఆసుపత్రులపై పగ పెంచుకోవడం దారుణం

ప్రజల ప్రాణాలు కాపాడే ఆసుపత్రులతో రాజకీయాలు చేయడం తగదు

డేట్లు, డెడ్ లైన్లు మారాయి తప్ప పనులు పూర్తి కావడం లేదు

బిఆర్ఎస్ మంజూరు చేసిన మహేశ్వరం, కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీలను రద్దు చేయడం దుర్మార్గం

బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీది

ఒకటో తేదీనే జీతాలు అన్న రేవంత్ రెడ్డి, 6నెలలుగా బస్తీ వైద్యులకు, సిబ్బందికి ఎందుకు వేతనాలు చెల్లించలేదు?

రూ. 1400 కోట్లు ఆరోగ్య శ్రీ బకాయిలు పెట్టి, పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు

కంటి వెలుగు పథకాన్ని ఎందుకు అమలు చేయడం లేదు?

బిఆర్ఎస్ పాలనలో పురోగమనం, కాంగ్రెస్ పాలనలో తిరోగమనం

వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ ఆసుపత్రుల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాం..

లేదంటే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నాం..

టిమ్స్ ఎల్బీనగర్ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మాజీ మంత్రి హరీశ్ రావు

మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వివేకానంద, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ చైర్మన్లు, ఇతర సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు వెంట ఉన్నారు

ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కరోనా తర్వాత వందేళ్ల ముందు చూపుతో హైద్రాబాద్ చుట్టూ నలువైపులా నాలుగు టిమ్స్ ఆసుపత్రులు నిర్మించ తలపెట్టారు.

టిమ్స్ లతో పాటు, నిమ్స్ రెండు వేల పడకల ఆసుపత్రి నిర్మించాలని శంకుస్థాపన చేసారు.

గతంలో అనేక ప్రభుత్వాలు పని చేసినా నిజాం కాలంలో కట్టిన గాంధీ, ఉస్మానియా, కింగ్ కోఠి ఆసుపత్రులే ఉన్నాయి.

కేసీఆర్ గారు పేదల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు చేరువ చేసేలా నాలుగు టిమ్స్ ఆసుపత్రులు, వరంగల్ హెల్త్ సిటీ పనులను ప్రారంభించారు.

అన్ని నిధులు కేటాయించారు, పనులు దాదాపుగా పూర్తి చేసారు.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు ముందుకు పోవడం లేదు

భూసేకరణ, టెండర్లు, డిజైన్లు పూర్తి చేసింది, నిధులు ఇచ్చింది...ఇవన్నీ పూర్తి చేసింది కేసీఆర్ ప్రభుత్వం

సెల్లార్ తో కలుపుకొని 6 అంతస్తుల భవనం ఎల్బీ నగర్ టిమ్స్ పనులను బిఆర్ఎస్ పూర్తి చేసింది.

రెండేళ్లలో 5 అంతస్తులు మాత్రమే పూర్తి చేసారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం ఉండి ఉంటే ఆసుపత్రి పనులు ప్రారంభమై, ప్రజలకు సేవలు అందించేది.

కేసీఆర్ కు పేరు వస్తుందని, బిఆర్ఎస్ చేసిన మంచిని ప్రజలు గుర్తు చేసుకుంటరనే దురుద్దేశంతో రేవంత్ రెడ్డి ఆసుపత్రి నిర్మాణం పనులు ఆలస్యం చేస్తున్నారు.

ముందు చూపు లేని మంద బుద్ధి నాయకులు కాంగ్రెస్ నాయకులు

ఎందుకు పనులు పూర్తి చేయడం లేదు, ఉన్న పనులు ఎందుకు ఆపుతున్నారు?

టిమ్స్ ఆసుపత్రుల కోసం అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తెచ్చాంకరోనా కాదు దాని తాత వచ్చినా ఎదుర్కునేలాకేసీఆర్గారు ప్రణాళికలు రచించారు.

మొత్తంగా పది వేల సూపర్ స్పెషాలిటీ బెడ్స్ ఉండాలని చూసారు.

వందేళ్ల ముందు చూపుతో ప్రణాళికలు వేసారు

కేసీఆర్ గారు 33 జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ఉండేలా ప్లాన్ చేసారు

2850 ఎంబీబీఎస్ సీట్లను 10వేలకు పెంచారు.

మేము మహేశ్వరం నియోజకవర్గంలో రంగారెడ్డి జిల్లా మెడికల్ కాలేజీ శాంక్షన్ చేస్తే, జీవో జారీ చేస్తే, దాన్ని రద్దు చేసారు.

శంకుస్థాపన చేసిన కాలేజీని రద్దు చేసి, టిమ్స్ ఎల్బీ నగర్ లో విలీనం చేసారు.

పేదలకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందాలనే లక్ష్యాన్ని నీరు గార్చారు.

మహేశ్వరంలో మెడికల్ కాలేజీ లేకుండా చేసారు.

అదే విధంగా కుత్బుల్లాపూర్ లో మెడికల్ కాలేజీ శాంక్షన్ చేస్తే, దాన్ని టిమ్స్ అల్వాల్ లో కలిపేసారు

కేసీఆర్ గారు అల్వాల్ లో మెడికల్ కాలేజీతో పాటు, 500 పడకల ఆసుపత్రి రావాలని చూసారు.

కానీ మహేశ్వరం, కుత్బుల్లాపూర్ లో మెడికల్ కాలేజీ, 500 పడకలు ఆసుపత్రి లేకుండా చేసారు.

కాంగ్రెస్ నాయకుల తప్పుడు చర్యల వల్ల ప్రజలకు తీవ్ర నష్టం

రెండేళ్లు అయినా ఆసుపత్రుల పనులు పూర్తి చేయడం లేదు,

రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.

వరంగల్ హెల్త్ సిటీ, హైదరాబాద్ టిమ్స్ ఆసుపత్రులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాం

రాజకీయాలు చేస్తే చేయండి, మా మీద కేసులు పెట్టండి.

కానీ ఆసుపత్రుల నిర్మాణాలు ఆపితే ప్రజల తిరుగుబాటు వస్తది

రాజకీయాల కోసం ఆసుపత్రుల నిర్మాణాలు ఆపడం దుర్మార్గం

రెండేళ్లలో 5 స్లాబులు వేస్తవా? డెడ్ లైన్లు, డేట్లు మారుతున్నాయి తప్ప ఆసుపత్రి నిర్మాణాలు మారడం లేదు

కేసీఆర్ కిట్ బంద్, న్యూట్రీషన్ కిట్ బందు,

తిట్ల మీద రేవంతుకు ఉన్న ప్రేమ, కిట్ల మీద లేదు

ప్రభుత్వ ఆసుపత్రి డెలివరీలను 30 నుంచి 72 శాతానికి పెంచింది కేసీఆర్ ప్రభుత్వం

రేవంత్ రెడ్డి 55 శాతానికి తగ్గించిండు.

పేదలకు వైద్యంలో తిరోగమనం,

ప్రభుత్వ విద్యలో తిరోగమనం

జీఎస్టీ వృద్ధిలో తిరోగమనం

రియల్ ఎస్టేట్ లో తిరోగమనం

రేవంతు పాలనలో రాష్ట్రం వెనక్కిపోతున్నది

47వేల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గారు

ప్రభుత్వ ఆసుపత్రి డెలివరీల్లో 55శాతానికి తగ్గారు

జీఎస్టీ 5శాతం మైనస్ కు పోయింది.

కేసీఆర్ గారి హయాంలో 16శాతం పెరిగింది.

కానీ రేవంత్ పాలనలో అంతా తిరోగమనం

కేసీఆర్ గారు 450 బస్తీ దవాఖానలు ప్రారంభించారు.

కేంద్రం, 15వ ఆర్థిక సంఘం తెలంగాణను మెచ్చుకున్నది

రేవంతు పుణ్యమా అని బస్తీ దవాఖానలో పని చేసే డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఉద్యోగులకు ఆరు నెలల నుంచి జీతాలు లేవు

కేసీఆర్ ప్రారంభించిన బస్తీ దవాఖానలు మూత పడాలే అన్నదే రేవంతు లక్ష్యమా?

హైదరాబాద్ లోనే 350 బస్తీ దవాఖానలు పెట్టిండు కేసీఆర్

జూబ్లీహిల్స్ ప్రజలకు ఏం చెబుతావు రేవంత్ రెడ్డి

108 మందుల్లో సగం కూడా ఇవ్వడం లేదు

బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టించిండు రేవంత్ రెడ్డి

ఆరోగ్యశ్రీ 1400 కోట్ల బకాయిలు పడ్డయి

కేసీఆర్ గారు ఎప్పటికప్పుడు నిధులు ఇచ్చిండు

8000 కోట్ల ఆరోగ్యశ్రీ నిధులు, సీఎంఆర్ఎఫ్ కింద 3వేల కోట్లు మొత్తంగా 11 వేల కోట్లు పేదల ఆరోగ్యం కోసం ఖర్చు చేసాం

కాంగ్రెస్ పాలనలో 1400 కోట్ల బకాయిలతో పేదలకు వైద్యం అందటం లేదు

ఇప్పటికి అయినా బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

కంటి వెలుగు అనే అద్భుతమైన పథకాన్ని రేవంతు బంద్ పెట్టిండు

కేసీఆర్ వృద్ధులకు గుర్తు వస్తాడనే బందు పెట్టావా

రాజకీయాలు పక్కనబెట్టి వెంటనే పథకాన్ని కొనసాగించు

టిమ్స్ ఆసుపత్రులను యదావిధిగా 1000 పడకలుగా కొనసాగించాలి, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ లలో మెడికల్ కాలేజీలు కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం

డాక్టర్ల ఉత్పత్తి, ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ 1కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు, బతుకమ్మ చీరెలు ఆపాలె, ఇదే మీ ఆలోచనా?

కేసీఆర్ ప్రారంభించిన పథకాలను ఆపడం తప్ప, మీరు చేస్తున్నదేం లేదు.

ఇప్పటికైనా మీ మంద బుద్ధిని మార్చుకోండి.

పేదల ఆరోగ్యంతో చెలగాటం ఆపండి.

బస్తీ దవాఖానల వైద్య సిబ్బందికి వెంటనే జీతాలు ఇవ్వాలని, వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ ఆసుపత్రుల పనులు వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని బిఆర్ఎస్ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## అమెరికాలో దుండగుల కాల్పుల్లో మరణించిన డెంటల్ విద్యార్థి చంద్రశేఖర్ పోలే కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి పరామర్శించిన మాజీ మంత్రి హరీశ్ రావు.





ఎల్బీనగర్‌కు చెందిన దళిత విద్యార్థి చంద్రశేఖర్ పోలే బీడీఎస్ పూర్తిచేసి పై చదువుల కోసం అమెరికాలోని డల్లాస్ వెళ్లి చదువుకుంటున్న సమయంలో ఈరోజు తెల్లవారుజామున దుండగులు జరిపిన కాల్పుల్లో దుర్మరణం పాలవడం అత్యంత విషాదకరమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు.

ఈ సందర్భంగా హరీశ్ రావు గారు చంద్రశేఖర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఉన్నత స్థాయిలో ఉంటాడనుకున్న కొడుకు ఇక లేడు అన్న విషయం తెలిసి తల్లిదండ్రులు పడుతున్న అవేదన చూస్తే గుండె తరుక్కు పోతున్నది అన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.చంద్రశేఖర్ పార్థీవదేహాన్ని వీలైనంత త్వరగా స్వస్థలానికి తరలించేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకోవాలని బీఆర్ఎస్ తరపున డిమాండ్ చేశారు.

## రాంరెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియలో పాల్గొన్న మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



నాలుగు దశాబ్దాల పాటు నల్గొండ జిల్లా రాజకీయాల్లో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియలు తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ తో పాటు తన తండ్రి గుంటకండ్ల రాంచంద్రారెడ్డి తో కలిసి నివాళులర్పించి.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి.. అంత్యక్రియలో పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజు అమెరికాలో దుండగుల కాల్పుల్లో విద్యార్థి చంద్రశేఖర్ మృతి చెందడం తీవ్ర బాధాకరమన్నారు

హైదరాబాద్ ఎల్బీనగర్‌కు చెందిన దళిత విద్యార్థి చంద్రశేఖర్ ఉన్నత చదువుల కోసం అమెరికాలోని డల్లాస్ కు ఇటీవల వెళ్లగా, శనివారం తెల్లవారుజామున దుండగులు జరిపిన కాల్పుల్లో మృతి చెందడం తీవ్ర బాధాకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.

ఉన్నత విద్యనభ్యసించి గొప్పగా స్థిరపడతానుకున్న తమ కుమారుడు ఇక లేడని తెలిసి చంద్రశేఖర్ తల్లిదండ్రులు పడుతున్న ఆవేదన పూడ్చలేనిదని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దివంగత విద్యార్థి చంద్రశేఖర్ తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులకు ఎంపీ రవిచంద్ర తీవ్ర సంతాపం తెలిపారు, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

చంద్రశేఖర్ భౌతికకాయాన్ని వీలైనంత తొందరగా హైదరాబాద్ కు రప్పించేలా వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా ఎంపీ వద్దిరాజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

# కాంగ్రెస్ పార్టీని నమ్మితే చీకటే తప్ప వెలుగులు ఉండవు

**-అధికారం కోసం కాదు ప్రజల కోసమే పోరాటం చేస్తం**
**-బాకీపడ్డ హామీలపై ఇంటింటికి అవగాహన కల్పించాలె**
**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**




మంథని కాంగ్రెస్‌ను నమ్మితే చీకటే తప్ప వెలుగులు ఉండవని, 78ఏండ్లలో 50ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికి ప్రజలను చీకట్లోనే ఉంచిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పుట్ట మధు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆనాడు అధికారం కోసం అనేక హమీలు ఇచ్చి ఒక్కటి నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు చేయలేదని, ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీకార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను అప్రమత్తం, చైతన్యం చేస్తూ ఇచ్చిన హమీలు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగేందుకు రావాలని కాంగ్రెస్ నాయకులను నిలదీసేలా ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు. దేశంలో మంత్రిపురిగా చదువులు వేదాలకు నిలయంగా పేరుగాంచిన మంథని పేరును మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు మంటగలుపుతున్నాడని పేర్కొన్నారు. నిత్యం బీఆర్ఎస్ పార్టీపై తనలాంటి బీద బిడ్డపై విషం కక్కే మీడియా సంస్థలు సైతం 420హమిీలకు రూపకల్పన చేసిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు నీతిని సమాజానికి చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. 22నెలల కాంగ్రెస్ పార్టీ పాలనలో అక్కా చెల్లెలకు ఒక్కొక్కరికి 55వేలు, వృద్దులు వితంతులు,బీడి కార్మికులకు 44వేలు, దివ్యాంగులకు 44వేలు, ఆడబిడ్డలకు తులం బంగారం, చిన్నారులు కళాశాలకు వెళ్లే స్కూటీలు, ఫీజురియింబర్స్ మెంట్ కింద వివిధ సంస్థలకు 8వేల కోట్లు బాకీ ఉన్నట్లు ఆయన తెలిపారు. అలాగే రైతు భరోసా కింద ఒక్కో రైతుకు 76వేలు, రుణమాఫీ 80శాతం కూడ పూర్తి చేయకుండా అనేక మంది రైతులకు రెండు లక్షల చొప్పున బాకీ ఉందన్నారు. రైతు కూలీలకు 24వేలు, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి కింద 88వేలు, విద్యాభరోసా కార్డు ఇస్తమని చెప్పిన ప్రభుత్వం ఒక్కొక్కరికి 5లక్షలు, ఉచితబస్సుతో మోసపోయిన ఆటో అన్నలకు రెండేళ్లలో 24వేలు బాకీ ఉన్నట్లు వివరించారు. 200యూనీట్లు ఫ్రీ అని చెప్పినా ఎక్కడా అది అమలు కావడం లేదని, ఇల్లు లేని నిరుపేదకు ఇండ్లు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క ఇల్లుకట్టించలేదన్నారు. ఉద్యమకారులను మభ్యపెట్టిండ్లు 250చదరపు గజాల ఇంటి స్థలం 5లక్షలు ఇస్తమని మోసం చేశారని, రాజీవ్ యువకిరణాల పేరు నాలుగు సార్లు దరఖాస్తులు తీసుకుని దాని ఊసే ఎత్తడం లేదన్నారు. ఇలా హమీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్‌ను ఉపేక్షించుకుంటూ పోతే వాళ్ల మోసాలకు హద్దులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఒక్కటే కాదు ప్రజాస్వామ్యం తెలిసిన వాళ్లు ఓట్లు వస్తే నోట్ల సంచులు, పథకాలను చూపి వాటిని అమలు చేయకుండా మోసం చేసే వాళ్ల గురించి సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. . దేశం నుంచి మొదలై రాష్ట్రం గ్రామం వరకు కాంగ్రెస్ అనాదిగా మోసం చేస్తూనే వస్తుందన్నారు. ఈసారి ఎమ్మెల్యే కుటుంబం మంథని నియోజకవర్గాన్నే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని మోసం చేసిందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. మంథని పేరును మంట గలుపుతున్న మంథని ఎమ్మెల్యేకు ఎన్ని అవార్డులు, వరల్డ్ రికార్డులు ఇచ్చిన తక్కువేనని, ఇంత జరుగుతున్నా మంథని ఎమ్మెల్యే చీమకుట్టినట్లు కూడా కావడం లేదమన్నారు. 22నెలల కాలంలో ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బాకీ పడిందని, ఆ విషయాన్ని గడపగడపకు తీసుకెళ్లాలని, మన పోరాటంతో కాంగ్రెస్ పార్టీలో చీకట్లో ఉన్న వాళ్లకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు. మనం అధికారం కోసం కాదు ప్రజల కోసమే పని చేస్తున్నామని, అధికారంలో ఉంటే ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడం అధికారంలో లేకపోతే ప్రతిపక్షంలో ఉంటూ ప్రభుత్వం మెడలు వచ్చి పనులు చేయించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఒక్క క్షణం కూడా అలసత్వం చేయకుండా కాంగ్రెస్ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలపై నియోజకవర్గ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్ధేశం చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని, నాయకులు జక్కు రాకేష్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శింకేసి రవీందర్,రాఘవ రెడ్డి,యెగోళపు శంకర్ గౌడ్,కిషన్ రెడ్డి, తాటికొండ శంకర్, జోడు శ్రీనివాస్, మార్క రాము, లింగంపల్లి శ్రీనివాస్ రావు, జువ్వాడి తిరుపతి, తగరం శంకర్ లాల్, కనవేన శ్రీనివాస్ యాదవ్, మిరియాల ప్రసాదరావు,పెగడ శ్రీనివాస్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# హరీష్ రావు కు ఓ అరుదైన వ్యాధి

**తమకు తామే గొప్పగా ఊహించుకుంటున్నారు**
**అబద్దాలను సిస్సంకోచంగా, నిసిగ్గుగా మాట్లాడుతున్నాడు**
**టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి ఫైర్**




**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ అక్టోబర్ 4 : హరీష్ రావు కు ఓ అరుదైన వ్యాధి సోకిందని,ఈ వ్యాది సోకినవారు తమకు తామే గొప్పగా ఊహించుకుంటారని,అబద్దాలను సిస్సంకోచంగా, నిసిగ్గుగా మాట్లాడుతారని, టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి విమర్శించారు.

శనివారం గాంధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ నార్సిసిస్టిక్ వ్యక్తిత్వం అనే ఈ వ్యాది మనుషుల్లో మాత్రమే కనిపించే ఒక అరుదైన డిజార్డర్ (రుగ్మత) అన్నారు.ఏదైనా మంచి జరిగితే, దాన్ని తమ ఖాతాలో వేసుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తారు. ఎన్ని అబద్దాలైనా నిస్సంకోచంగా, నిస్సిగ్గుగా మాట్లాడుతారు. ఈ తరహా నార్సిసిస్టిక్ పర్సనాలిటీ డిజార్డర్ ఉన్న వ్యక్తుల్లో కేసీఆర్ ఒకటో నంబరైతే, హరీశ్ రావు రెండో నంబర్.. నోటికొచ్చిన అబద్ధాన్ని అందంగా, అందరూ నమ్మేలా చెప్పడంలో గోబెల్స్‌ని మించిన వంచకులు వీరిద్దరు.ఓవైపు టిమ్స్ హాస్పిటళ్లను అద్భుతంగా తీర్చిదిద్దే పనిలో ప్రభుత్వం ఉంటే.. పబ్లిసిటీ కోసం హరీశ్‌రావు పాకులాడుతున్నదన్నారు..2014 నుంచి 2023 చివరి వరకూ అధికారంలో ఉన్నది వాళ్లే.. జిల్లాకో నిమ్స్ హాస్పిటల్ కడుతామని 2014 మేనిఫెస్టోలో పెట్టారు.. ఏ జిల్లాలో కట్టారు నిమ్స్..?2016 ఫిబ్రవరిలో, అప్పటి గవర్నర్ ఈఎస్ఎల్ఎన్ నరసింహన్ గాంధీ హాస్పిటల్‌లో పర్యటించి, ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం నలువైపులా 4 సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లు అప్పుడు ప్రకటించిండు కేసీఆర్..మళ్లీ 2020లో కరోనా వచ్చే వరకు కూడా ఆరోగ్యశాఖను, హాస్పిటళ్లను పట్టించుకున్న పాపానపోలేదు.కోవిడ్ వచ్చాక నగరం చుట్టూ 4 టిమ్స్‌లు అంటూ.. పాత హామీనే కొత్తగా ప్రకటించారు. గచ్చిబౌళి స్టేడియానికి సంబంధించిన ఓ భవనానికి టిమ్స్ అని బోర్డు తగిలించారు.నాలుగు టిమ్స్‌ల్లో ఒక టిమ్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామంటూ జబ్బలు చరుచుకున్నారన్నారు..కోవిడ్ తగ్గగానే గచ్చిబౌళి టిమ్స్ మూత పడేశారు.ఇక మిగిలిన 3 టిమ్స్‌ల గురించి 2022 వరకూ అసలు ఊసే లేదు.ప్రజలు, నాటి ప్రతిపక్షం ప్రశ్నించడంతో 2022 ఏప్రిల్‌లో అప్పటి ముఖ్యమంత్రిగారు హడావుడిగా శంకుస్థాపన చేశారు. హాస్పిటళ్ల పేరుతో భూములు బ్యాంకులకు తాకట్టు పెట్టి అడ్డగోలుగా అప్పులు చేశారు. 2023 చివరి వరకూ అధికారంలో వాళ్లే ఉన్నారు.2023లో ఎన్నికలు పూర్తయ్యే నాటికి కనీసం సగం పనులను కూడా పూర్తి చేయలేదు.కానీ, నిర్మాణ వ్యయం అంచనాలను అడ్డగోలుగా పెంచేసి జేబులు నింపుకున్నారని ఆరోపించారు. మేము అధికారంలోకి వచ్చాక అన్ని హాస్పిటళ్ల నిర్మాణాలపై ముఖ్యమంత్రి గారు రివ్యూ చేసి పనులను కొనసాగించాలని ఆదేశించారు.అంచనాల పెంపు అక్రమాలపై విచారణకు ఆదేశించారు.ఓవైపు అక్రమాలపై విచారణ జరిపిస్తూనే, మరోవైపు హాస్పిటళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తయ్యేల చర్యలు తీసుకున్నాం.డిసెంబర్ నుంచి సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు..ఓవైపు అత్యాధునిక వసతులతో టిమ్స్‌లను తీర్చిదిద్దే పనిలో మా ప్రభుత్వం ఉంటే, హరీశ్‌రావుగారు పబ్లిసిటీ కోసం పాకులాడుతున్నారు.ఎల్బీనగర్‌కు వెళ్లి ఏదో షో చేసి, నోటికొచ్చిన అబద్ధాలు మాట్లాడారు.ఉస్మానియా హాస్పిటల్ కలను మేము నెరవేరుస్తుంటే, ఆయన చూసి తట్టుకోలేకపోతున్నడు.ఆరోగ్యశ్రీ అద్భుతంగా పని చేస్తోందంటూ పత్రికల్లో వార్తలు వస్తుంటే, ప్రజలకు వైద్యం అందడం లేదంటూ దొంగ ఏడుపులు ఏడుస్తున్నడు.వాళ్ల హయాంలో ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటళ్లకు నెలకు సగటున 57 కోట్లు ఇస్తే, మేము ఈరోజు నెలకు వంద కోట్లు చెల్లిస్తున్నాం.ఖ్య పెంచినం.. ప్రొసీజర్ల సంఖ్య పెంచినం.. 5 లక్షల లిమిట్‌ను 10 లక్షలు చేసినం..గాంధీ, ఉస్మానియా హాస్పిటళ్లకు పునర్వైభవం తీసుకొచ్చే పనిలో మేము ఉంటే, ప్రభుత్వ హాస్పిటళ్లను బదనాం చేస్తూ, శవాల మీద పేలాలు ఏరుకునే పనిలో ఉన్నారని విమర్శించారు,.

## ప్రజలు సుఖశాంతులతో జీవించాలి

**-దుర్గామాత పూజలో పాల్గొన్న బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**



మంథని పట్టణంలో వివిధ సంఘాలు నెలకొల్పిన దుర్గామాత మండపాలను బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి శనివారం సందర్శించారు. బజరంగ్ దళ్ మరియు విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో ప్రతిష్టింప చేసిన దుర్గామాతను మరియు దొంతులవాడలో ఏర్పాటుచేసిన దుర్గామాత ను సునీల్ రెడ్డి దర్శించుకున్నారు. దుర్గామాత నిర్వాహకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలలో ఆయన పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా చందుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆ అమ్మ దయతో అన్ని కష్టాలు తొలగిపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి సీనియర్ నాయకులు బూడిద తిరుపతి, రేపాక శంకర్, బజరంగ్ దళ్ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ధర్మకర్తల సేవామండలి " గా పేరు మార్చాలి

**ఆలయాలలో భక్తుల పట్ల సంస్కారవంతంగా వ్యవహరించాలి**
**ఆధ్యాత్మిక గురూజీ రాధా మనోహర్ దాస్**



**యాదగిరిగుట్ట , అక్టోబర్ 4 ప్రజాబలం ప్రతినిధి:** దేవాలయాల పరిపాలన నిమిత్తం నియమించే " ధర్మకర్తల మండలి " పేరును ఇకనుంచి " ధర్మకర్తల సేవా మండలి " గా పేరు మార్చాలని ప్రముఖ ఆధ్యాత్మిక గురూజీ రాధా మనోహర్ దాస్ ప్రభుత్వానికి సూచించారు. శనివారం యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న అనంతరం ...కొండ దిగువన ఉన్న లోటస్ టెంపుల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా రాధా మనోహర్ దాస్ మీడియాతో మాట్లాడుతూ .. ధర్మకర్తల పదవి తమ పార్టీ అధ్యక్ష కార్యదర్శులకు కట్టబెడుతుంటారని.. ఈ పదవి దర్పానికి సంబంధించింది కాదని, సేవకు సంబంధించిందని ఆయన గుర్తు చేశారు. ఏ సందర్భంగా లోనైనా ధర్మకర్తల్లో బాసిజం ఉండరాదన్నారు. గుడులలో భక్తుల పట్ల మర్యాదగా, సంస్కారవంతంగా వ్యవహరించాలని కూడా ఆయన సూచించారు. పిల్లలు, యువత చెడిపోవడానికి వారి వారి తల్లిదండ్రుల పెంపకమే బాధ్యత అవుతుందన్నారు. భవిష్యత్తులో హిందూయిజం భద్రంగా ఉంటుందని , ఏలాంటి డోకా లేదని..అయితే ఇతరులతో ఘర్షణ ఎప్పుడూ ఉండేదేనన్నారు. దేవుడు ఒక్కడే రూపాలు వేరుగా ఉంటాయన్నారు.

# ఆమెరికా గన్ కల్చర్ కు హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి బలి




**హైదరాబాద్ అక్టోబర్ 4ప్రజాబలం ప్రతినిధి:** ఆమెరికాలో పెరిగిపోతున్న గన్ కల్చర్ మరో అమాయకుడిని బలి తీసుకుంది. డల్లాస్‌లో నగరంలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో హైదరాబాద్‌కు చెందిన ఓ విద్యార్థి మృతి చెందాడు. ఎల్బీ నగర్ పరిధిలోని బిఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బిడిఎస్ పూర్తి చేసి.. ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లాడు. అయితే నేటి తెల్లవారుజామున దుండగుడి కాల్పుల్లో అతను కన్నుమూశాడు. కాల్పులకు పాల్పడింది ఓ నల్ల జాతీయుడని సమాచారం. ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం

## ఆరోగ్య శ్రీ నిధులు వెంటనే విడుదల చేయాలి

హైదరాబాద్ ఆరోగ్యశ్రీని నేను 10 లక్షలకు పెంచాను అంటావు.. ఇవాళ ఆసుపత్రుల వాళ్ళు మేము ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయము బంద్ చేస్తాము అని చెప్తున్నారు . నీ పాలన ఎలా ఉంది అంటే.. కాలేజీలు బంద్ చేస్తామని ప్రైవేట్ కాలేజీలు, ఆసుపత్రులు బంద్ చేస్తామని ప్రైవేట్ ఆసుపత్రులు చెప్తున్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆరోగ్యశ్రీకి కేసీఆర్ ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నిధులు ఇచ్చి మంచి వైద్యం అందించాము.. కానీ నువ్వు వచ్చి రూ.1400 కోట్లు ఆరోగ్యశ్రీ కింద బకాయి పెట్టావు ఇప్పటికైనా ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేసి.. పేదలకు వైద్యం అందే లాగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేసీఆర్ హయాంలో మహేశ్వరం నియోజకవర్గంలో రూ.176 కోట్లతో మెడికల్ కాలేజీ, 500 పడకల ఆసుపత్రిని కట్టడానికి జీవో ఇచ్చాం. 27-09-2023 నాడు నేను, సబితక్క కలిసి వెళ్ళి ఆ మెడికల్ కాలేజీకి, 500 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన కూడా చేశాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మెడికల్ కాలేజీని, 500 పడకల ఆసుపత్రిని రద్దు చేసి ఎల్బీ నగర్ టిమ్స్ లో విలీనం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రూ.182 కోట్లతో ఇంకో మెడికల్ కాలేజీని కట్టాలని కేసీఆర్ జీవో ఇస్తే, ఈ ప్రభుత్వం అది రద్దు చేసి అల్వాల్ టిమ్స్ లో కలిపారు మేడ్చల్ జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ లేకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని అన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను ప్రవేశపెట్టి అమలు చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. 100 కోట్లు విడుదల చేసి, న్యాయవాదులకు సమానంగా ఇన్సూరెన్స్ అందించాలి

## బిజెపి తెలంగాణా లీగల్ సెల్ డిమాండ్



**హైదరాబాద్ అక్టోబర్ 4 ప్రజాబలం ప్రతినిధి:**న్యాయవాదులపై జరుగుతున్న హత్యలు, దాడులు, ఇతర భద్రతా సమస్యల పరిష్కారంగా ప్రత్యేక న్యాయవాద రక్షణ చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని బిజెపి లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్ గోకుల్ రామారావు తెలిపారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో బార్ కౌన్సిల్ వాయిస్ చైర్మన్ కుంచ సునీల్ గౌడ్ ,తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్, సుంకరి జర్థన్ గౌడ్, బిజెపి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్,గులారి మల్లేశం గౌడ్ లతో కలిసి మాట్లాడారు.మన దేశంలో దాదాపు 30 లక్షల మంది న్యాయవాదులు ఉన్నారు. వాళ్లకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, న్యాయవాదులకూ వారి కుటుంబ సభ్యులకూ ప్రోత్సాహకరమైన ఇన్సూరెన్స్ ప్రణాళిక ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో న్యాయవాదుల కుటుంబాలకు బేనిఫిట్ జరుగనుందని తెలిపారు.ఇప్పటికే లా కమిషన్ రిపోర్ట్ పంపబడింది, రిపోర్ట్ అందగానే చట్టం పార్లమెంట్ లో ప్రవేశపెట్టనుంది. ఈ కొత్త చట్టం ద్వారా న్యాయవాదుల భద్రత బలోపేతం అవుతుంది. ఇది శుభసూచకమన్నారు. గత 75 సంవత్సరాలలో జరగని విధంగా న్యాయవాదుల డిమాండ్స్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తరఫున స్టేట్ బార్ కౌన్సిల్స్ ద్వారా ప్రతిపాదనలను, దేశవ్యాప్తంగా న్యాయవాదులకు సంబంధించిన సమస్యలను స్పష్టంగా వెల్లడించారన్నారు.బీమా / మెడికల్ ఇన్సూరెన్స్ త్వరలో అందరికీ లభిస్తుందని కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ చెప్పారని ఇది హర్షణీయమన్నారు.దేశంలో న్యాయవాదులపై పెరుగుతున్న దాడులను అరికట్టడానికి అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ అవసరమని రిప్రజెంటేషన్ ఇచ్చామని తెలిపారు.. దీనికి కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ లా కమిషన్ రిపోర్ట్ వచ్చిన వెంటనే చట్టం అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారన్నారు.ఈ సమావేశం ద్వారా కేంద్ర ప్రభుత్వం న్యాయవాదుల భద్రత, ఆర్థిక సాయం, ప్రొటెక్షన్ చట్టం అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవడానికి ముందడుగు వేసింది. ఇది న్యాయవాదులకు ఎంతో సంతోషకరమైన విషయమన్నారు.అలాగే జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ పై కూడా కేంద్ర ప్రభుత్వానికి విన్నవించామని తెలిపారు.కాన్స్టిట్యూషన్ సెవెంత్ షెడ్యూల్‌లో ఉన్న చట్టాలు స్టేట్ గవర్నమెంట్ ద్వారా తీసుకురావచ్చు. అయితే, ఆ అవకాశం ఉన్నప్పటికీ ఇప్పటివరకు చట్టరూపం ఇవ్వలేదన్నారు.

స్టేట్ గవర్నమెంట్ తక్షణమే అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను ప్రవేశపెట్టి అమలు చేయాలని బార్ కౌన్సిల్ మరియు బిజెపి తరఫున డిమాండ్ చేసారు.లా కమిషన్ రిపోర్ట్ అందగానే, కేంద్ర ప్రభుత్వం న్యాయవాదుల కోసం ఆరోగ్య భద్రత, బీమా, డెత్ బెనిఫిట్‌లతో కూడిన ఇన్సూరెన్స్ స్కీమును రూపొందించి, వెంటనే అమలుకు యోచిస్తోంది. కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ కూడా ఈ విషయాన్ని చెప్పారు.ఈ స్కీమ్ ద్వారా న్యాయవాదుల కుటుంబ సభ్యులు కూడా మేలు జరుగుతుందన్నారు.ప్రస్తుతం, 50,000 అడ్వకేట్లలో కేవలం సగానికి మాత్రమే స్టేట్ వెల్ఫేర్ ట్రస్ట్ ఇన్సూరెన్స్ ద్వారా అందుతోంది. మిగతా వారి రీన్యూవల్ లేదా కొత్తగా కవర్ చేయడం జరగడంలేదన్నారు.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. 100 కోట్లు విడుదల చేసి, న్యాయవాదులకు సమానంగా ఇన్సూరెన్స్ అందించాలి.

హైకోర్ట్, డిస్ట్రిక్ట్ కోర్ట్స్, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్‌లోని స్టాండింగ్ కౌన్సిల్స్ తక్షణమే అపాయింట్ చేస్తామని కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ హామీ ఇచ్చారని తెలిపారు.ప్రస్తుతం న్యాయవాదుల ఫీజులు తక్కువగా ఉండటం వల్ల సమస్యలు ఉన్నాయి. కొత్త ఫీ స్ట్రక్చర్‌ను పెంచి, న్యాయవాదులకు సరైన రివార్డింగ్ కల్పిస్తామని మంత్రి స్పష్టంగా తెలిపారన్నారు.డెపార్ట్‌మెంట్ రికవరీ ట్రిబ్యునల్ అప్లికేషన్ తో కొత్తగా ఏర్పాటు అయిన డెబ్ట్ రికవరీ ట్రిబ్యునల్‌కు అప్పిలేట్ ట్రిబ్యునల్ కోల్‌కత్తా కాకుండా, హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేస్తారని హామీ ఇచ్చారని తెలిపారు.ప్రస్తుత సౌకర్యాలు తక్కువగా ఉండి పార్కింగ్ ససమస్యలు ఉన్నందున సెంట్రల్ గవర్నమెంట్ భవనాల్లో కవాడిగూడకు షిఫ్ట్ చేస్తారని అర్జున్ రామ్ మేఘ్వాల్ చెప్పారని తెలిపారు.కంపెనీ అపిలేట్ ట్రిబ్యునల్ చెన్నైలో ఉండటం వల్ల ఇబ్బందులు ఉంటున్నాయి. భవిష్యత్తులో దీనిని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి, న్యాయవాదులు చెన్నైకి వెళ్లకుండా అన్ని కేసులు నిర్వహించగలుగుతారని హామీ ఇచ్చారన్నారు.ఈ హామీలు త్వరగా అమలు చేస్తామని కేంద్ర మంత్రి తెలిపినట్లు ఆయన తెలిపారు. న్యాయవాదులు మరియు వారి కుటుంబ సభ్యులు, అన్ని సౌకర్యాలు, భద్రత మరియు ప్రోత్సాహాలు పొందాలని కోరారు.బీజేపీ లీగల్ సెల్ తరఫున ఈ హామీలను అందరికీ తెలియజేస్తున్నాం, న్యాయవాదుల పట్ల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యలకు న్యాయవాదుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.




# ప్రశాంత్ కిషోర్ ఒక పొలిటికల్ ప్రిపేయిడ్ రిచార్జ్– టీపీసీసీ మీడియా & కమ్యూనికేషన్ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి,



హైద్రాబాద్ అక్టోబర్ 4.. ప్రశాంత్ కిషోర్ ఒక రాజకీయ చోర్, మాటలకే పరిమితం అని టీపీసీసీ మీడియా %డ% కమ్యూనికేషన్ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి, అన్నారు.

ఆయన ప్రిపేయిడ్ రిచార్జ్ లాంటి వాడు . ఎంత రిచార్జ్ చేస్తే అంత టాక్ టైం. అంతే, అంతకుమించి కాదు.

బీహార్ ప్రజల సంక్షేమం కోసం తన 50 ఏళ్ల జీవితంలో కనీసం 15 నిమిషాలు మాట్లాడిని పాపాన పోలేదు.

బీహార్ కోసం ఆయన ఏనాడు పనిచేయలేదు. ఇతర నేతల పక్షాన టాక్‌టైమ్ లా ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతాడు. అలాంటి వ్యక్తిని సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

ఎన్నికల వ్యూహకర్తగా కోట్లు సంపాదించాడు తప్ప పార్టీలను ఆయన గెలిపించి లేదు.

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అంత సీన్ ప్రశాంత్ కిషోర్ కు లేదు.

రేవంత్ రెడ్డి కుటుంబానికి ఏలాంటి రాజకీయ నేపథ్యం లేదు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి తెలంగాణ ప్రజల ఆశీర్వాదం, విశ్వాసంతో సీఎం అయ్యారు. ఒక రోల్ మోడల్ సీఎంగా తెలంగాణలో ప్రజా పాలన అందిస్తున్నారు. ఇప్పుడ దేశం మొత్తం తెలంగాణ వైపునకు చూస్తోందన్నారు.

రేవంత్ రెడ్డిదమ్ము, ధైర్యం తెలంగాణ ప్రజలు. ప్రజలతో మమేకమై పాలన చేయడంలో రేవంత్ రెడ్డి ప్రత్యేకం. తెలంగాణలో నివసిస్తున్న బీహార్ ప్రజలు ఎవరిని అడిగినా ఇదే విషయం చెబుతారు. ఈ రాష్ట్రం ఆ రాష్ట్రం అన్న భేదభావం లేకుండా...తెలంగాణలో ఉన్న అన్ని రాష్ట్రాల ప్రజలను సమభావంతో చూసే వ్యక్తి రేవంత్ రెడ్డి . ప్రజలను తన గుండెల్లో పెట్టుకుని చూసే నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు.

పిపుల్స్ సీఎం రేవంత్ రెడ్డి గురించి ప్రిపేయిడ్ రిచార్జ్ ప్రశాంత్ కిషోర్ మాట్లాడటం పెద్ద జోక్.

# వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు జంబి పెట్టిన పట్లూర్ నాయకులు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్4( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి/ వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బి ఆర్ ఎస్ వికారాబాద్ జిల్లా ప్రెసిడెంట్ గారికి జమ్మి పెట్టడానికి వెళ్లిన పట్లూర్ మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్ టీం సీనియర్ నాయకులు మెతుకు ఆనంద్ ను మర్పల్లి మండల్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డిని ప్రేమతో జంబి పెట్టి అలా ఇబలై తీసుకొని ప్రేమతో గుండెల్లో కత్తుకొని సంతోషం వ్యక్తపరిచారు పట్లూర్ నుండి వెళ్లిన బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులను ఎంతో ప్రేమగా పలకరించిఆప్యాయంగా చిరునవ్వు కురిపిస్తూ అలై బలై తీసుకున్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వచ్చిన ప్రతి ఒక్కరికి కూడా పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు



# ఆటో డ్రైవర్ల సేవలో భాగంగా పుట్టపర్తిలో ఆటో డ్రైవర్లతో కలసి సంబరాలు చేసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి :04 ఆటో కార్మికులు ఎంతో శ్రమ జీవులనీ,వారి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేశారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆటో కార్మికుల సేవలో కూటమి ప్రభుత్వం లో భాగంగా పుట్టపర్తి మున్సిపాలిటీలో శనివారం ఆటో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పుట్టపర్తి సాయి ఆరామం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికుల సేవలో బాగంగా కూటమి ప్రభుత్వం ఈరోజు ఆటో డ్రైవర్లకు రూ.15వేలు దసరా కానుకగా డబ్బులు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో 2,90,669 మంది ఆటో డ్రైవర్ల కు రూ.436.35 నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో 1122 మంది ఆటో డ్రైవర్లకు రూ.1,కోటి 68లక్షల 30 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని ఆటో కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అయా ప్రాంతాల్లో ఎలాంటి మంచి సమాచారం కోసమైన ఆటో డ్రైవర్లు ఒక మంచి గైడ్ ఉపయోగపడతారని పేర్కొన్నారు.ప్రయాణికులకు ఆటో కార్మికులకు మెరుగైన సేవలు అందించి ఉత్తమ ఆటో డ్రైవర్లగా పేరుతెచ్చుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహాయంతో డ్రైవర్ తో పాటు ఆటో కు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించుకోవాలని సూచించారు. డ్రైవర్ కు లైసెన్సు ఆటోకు ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అందుకు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చే 15000 రూపాయలు సామాజిక భద్రత కోసం ఇస్తోందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇంట్లో ఉన్న పిల్లలు చదువుకునేందుకు ప్రతి విద్యార్థికి ప్రత్యేక రూపాయలు తల్లికి వందనం ద్వారా అందజేస్తోందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏటా 20,000 పెట్టుబడి సాయం అందజేస్తుందని ఇప్పటికే తొలి విడతగా 7000 రూపాయలు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. ఆటో కార్మికులు నిత్య శ్రమజీవు లని కొనియాడారు. సత్య సాయి పుట్టపర్తి జిల్లా అభివృద్ధి కోసం ఆటో కార్మికులతో పాటు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే అత్యధిక పెన్షన్ మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను 90 శాతం నెరవేర్చినట్లు తెలిపారు. ఆటో కార్మికుల సేవలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సత్యసాయి జిల్లా లో ఉన్న ఆటో కార్మికుల కోసం 8 కోట్ల 50 లక్షలను మంజూరు చేసినట్లు తెలిపారు.

# ఘనంగా దుర్గాభవాని శోభాయాత్ర
# భక్తిశ్రద్ధలతో చిందులు వేసిన మహిళలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 04 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా, ఆయా గ్రామాలలో కొలువుదీరిన, దుర్గా భవాని మాత, ఉత్సవాలను గత తొమ్మిది రోజులపాటు, అనునిత్యం ప్రతిరోజు, అమ్మవారు, వివిధ రూపాలలో ప్రజలకు దర్శనమిస్తూ, భక్తులతో ఎంతో ఉత్సాహబరితంగా, పూజలు అందుకొని, శుక్రవారం నాడు, నిమజ్జనానికి అమ్మవారి విగ్రహాలను, ఆయా గ్రామాల సమీపంలో ఉన్న, మంజీరా నదిలో నిమజ్జనం చేసేందుకు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, పుల్కల్ మండల కేంద్రంలో ఉన్నటువంటి, దుర్గా భవాని అమ్మవారిని, భక్తులు మొక్కుకుంటూ, ఎల్లప్పుడూ గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు జీవించాలని, భక్తులు అమ్మవారిని వేడుకున్నారు, పుల్కల్ మండల కేంద్రంలో ఉన్నటువంటి, అమ్మవారి శోభాయాత్ర ముందు, మహిళలు అమ్మవారి మీద ఉన్న భక్తిశ్రద్ధలతో, పలు రకాల నృత్యాలు, కోలాటాలు,జానపద గీతాలు, పాడుతూ చిందులేశారు, ఈ ఆటపాటలను చూసేందుకు, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున హాజరై వీక్షించారు, దీంతో అమ్మవారి శోభాయాత్ర, అంగరంగ వైభవంగా కొనసాగింది, నిమజ్జనానికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, అన్ని రకాల సౌకర్యాలను, ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు,, పుల్కల్ పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, పుల్కల్ పోలీసులు గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు, దీంతో అమ్మవారి నిమజ్జనం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అంగరంగ వైభవంగా జరిగింది....



# చౌటాకూర్ మండల నూతన తాసిల్దారుగా కిష్టయ్య బాధ్యతలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 04 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** మండల తాసిల్దార్ ఎన్, కిష్టయ్య, బాధ్యతలు స్వీకరించారు, రంగారెడ్డి జిల్లా చేవెళ్ల తాసిల్దార్ కార్యాలయంలో, నాయబ్ తాసిల్దార్ గా , విధులు నిర్వహిస్తున్న కిష్టయ్యను, పదోన్నతి పై చౌటకూర్, మండల తహసిల్దార్, గా జిల్లా కలెక్టర్ పి,ప్రావీణ్య, నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు, ఇక్కడ ఇన్చార్జి తహసిల్దార్గా విధులు నిర్వహిస్తున్న అనుదీప్, డిప్యూటేషన్ రద్దు చేశారు, ఆయన స్థానంలో కిష్టయ్యను నియమించడంతో, ఆయన బాధ్యతలు స్వీకరించారు, అమీన్పూర్ లో ఆర్ఐ, గా విధులు నిర్వహిస్తున్న, శ్రీమన్ రాజు,ను పదోన్నతి పై చౌటకూర్ మండల నాయబ్ తాసిల్దార్ గా, నియమిస్తూ ఉన్నతాధికారులు బదిలీ చేశారు, ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు, అనంతరం ఆయన తహసిల్దార్ను అనంతరం ఆయన తహసిల్దార్ను మర్యాదపూర్వకంగా కలిశారు, ఇదిలా ఉండగా మండల పరిషత్ ఎంపీ ఇదిలా ఉండగా మండల పరిషత్ ఇన్చార్జి ఎంపీఓగా పి సువర్ణను, నియమిస్తూ , ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు, సంగారెడ్డి మండలం ఎంపీఓ గా, విధులు నిర్వహిస్తున్న సువర్ణకు, చౌటకూర్ మండల ఎంపీఓగా, అదనపు బాధ్యతలు అప్పగించారు, ఆమె ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓగా అదనపు బాధ్యతలు స్వీకరించారు.

## పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు
## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/కళాశాల (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ)లో, బజార్ ఏరియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను డి.సి.పి. ఎ.భాస్కర్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తూ.చ.తప్పకుండా అమలు చేయాలని,ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని16 జెడ్ పి టి సి,129 ఎం పి టి సి స్థానాలకు 2 విడతలలో,306 సర్పంచ్,2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని,మండల స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కొరకు మండల తహసిల్దార్లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.నామినేషన్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి ఓట్లు లెక్కింపు ప్రక్రియ పూర్తి అయి ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని,ప్రతి ఒక్కరూ నియమావళికి లోబడి ఉండాలని తెలిపారు.ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత,మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం అత్యంత బాధాకరం

## వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్
## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు
## డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్




**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్04 (ప్రజాబలం)** సూర్యాపేట జిల్లా,తుంగతుర్తి నియోజకవర్గం తుంగతుర్తి లో మాజీ మంత్రి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ప్రజా సేవ పట్ల ఆయన చూపిన అంకితభావం ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తుందని రాజకీయాల్లో విశిష్టమైన స్థానం సంపాదించుకుని,ప్రజలతో మమేకమై కష్టసుఖాలలో తోడుగా నిలిచిన ఓ గొప్ప నాయకుడిని కోల్పోవడం వాళ్ల కుటుంబానికే కాదు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఇది ఒక తీరని లోటని అన్నారు ప్రజా ప్రతినిధిగా నాయకునిగా దామోదర్ రెడ్డి పార్టీకి ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయన్నారు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వద్దే నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు



# దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ఘన నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 4 (ప్రజాబలం)**మాజీ మంత్రివర్యులు సీనియర్ శాసనసభ్యులు జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రా%శీ% రెడ్డి దామోదర రెడ్డి పార్థివ దేహానికి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ శనివారం నాడు ఘనం గా నివాళులర్పించారు ఈనెల 1వ తారీఖున మాజీ మంత్రివర్యులు రాం రెడ్డి దామోదర్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాద్ హాస్పిటల్ లో తుది శ్వాస విడిచిన విషయం విధితమే. శనివారం నాడు తుంగతుర్తి లో అంత్యక్రియలు జరుగుతున్న నేపథ్యంలో కామేపల్లి మండలం నుండి భారీగా వాహనాలతో అభిమానులు కార్యకర్తలు తరలివెళ్లి దివంగత నేత ను కడసారి చూసి కన్నీటి పర్యంతమయ్యారు. ఘనంగా అశ్రునివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ దివంగత నేత రా%శీ% రెడ్డి దామోదర్ రెడ్డి గారు లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా మా మండల ప్రజలందరకు, వ్యక్తిగతంగా నాకు తీవ్ర వేదన మిగిల్చిందని, మా తోడబుట్టిన సోదరుడు విడిచిపెట్టి వెళ్ళినంతగా బాధాకరంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. కామేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రతి శ్వాస ఊపిరి రాం రెడ్డి కుటుంబానికి అంకితం అని, వారి నుండి చాలా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, వారి ధైర్యం తెగువ మంచితనం ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం తోటకూరి శివయ్య బానోతు నరసింహనాయక్ మేకల మల్లికార్జునరావు శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు నాగండ్ల జగ్గయ్య చల్ల మల్లయ్య దొడ్డ శ్రీను భూక్య నాగేంద్రబాబు రాంబాబు ప్రసాదు నాగేంద్రబాబు ప్రతాప్ జలగం వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సహాయక కేంద్రం ఏర్పాట్లు
## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో సహాయక కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో మండల ప్రజా పరిషత్,జిల్లా ప్రజా పరిషత్ - 2025 ఎన్నికల దృష్ట్యా నామినేషన్లు, పరిశీలన,ఉప సంహరణ, అభ్యర్థుల తుది జాబితా,పోలింగ్ కేంద్రాలు,పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ ఇతర ఎన్నికల సంబంధించి సమాచారం, ఫిర్యాదులు,ఇతర దరఖాస్తుల కొరకు హెల్ప్ లైన్ నం.08736- 250501 ఏర్పాటు చేయడం జరిగిందని,24%ఇ%7 సహాయక కేంద్రం సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఎన్నికల సందర్భంగా ప్రవర్తన నియమావళి అమలులో ఉందని,నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి సహాయక కేంద్రం నంబర్ లో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల సంబంధిత సమాచారం, ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు.

# ఆదివారం జరిగే యాదవ సంఘం విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శనివారం రోజున వేములవాడ పట్టణంలో యాదవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో యాదవ సంఘ భవనంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ యాదవ కుల ఐక్యతను మరింత బలపరిచేందుకు కృషి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీ ఆదివారం రోజున వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి రోడ్డు లో ఉన్న యాదవ సంఘం కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశా నిర్వహించనున్నట్లు యాదవ కులస్తులు ప్రకటించారు. అట్టి సమావేశానికి యాదవ కులానికి చెందిన ప్రతి ఒక్కరు పెద్ద సంఖ్యలో హాజరై సంఘం బలోపేతానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాబోయే రోజులలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు, సంఘ అభివృద్ధికి అవసరమైన నిర్ణయాలు, సభ్యత్వ నమోదు వంటి అంశాలపై విస్తృత చర్చ జరగనున్నట్లు తెలిపారు. సంఘ కార్యకలాపాలను ప్రతి గ్రామానికి విస్తరించే దిశగా సభ్యులందరూ చురుకుగా ముందుకు రావాలని యాదవ సంఘం నాయకులు కోరారు. సమాజ అభ్యున్నత తమ ప్రధాన లక్ష్యం అని, కుల ఐక్యతతోనే సంఘం మరింత బలపడుతుందని వారు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బండ మల్లేశం యాదవ్, ఏషా తిరుపతి, వాసం మల్లేశం, నక్క కొమురయ్య, మురుగం అంజయ్య, బత్తుల మహేందర్, నల్ల వేణి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరిట రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదు.

హిందూ మనోభావాలను దెబ్బతీసేందుకు ఇది పెద్ద కుట్ర.
రాజన్న ఆలయాన్ని మూసివేస్తే వేలాదిమంది హిందువులతో ఆందోళనలు.
ఆలయ పునర్నిర్మాణంలో దర్గాను తరలించండి, హిందువులకు విముక్తిని కల్పించండి.
ముస్లిం మసీదులలో ఎక్కడైనా హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా ?
మరి రాజన్న ఆలయంలో దర్గా ఎందుకు ?
వేములవాడలో పత్రిక సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి ఫైర్.

**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ మండల బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం రోజు నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయం అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసి వేసే పెద్ద కుట్ర జరుగుతుందని ఇది హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని ఆయన దుయ్యబట్టారు. వందల కోట్ల రూపాయలతో కాశీ, ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయాల పునర్నిర్మాణంలో అభివృద్ధి పనులు చేసినప్పుడు భక్తులకు దర్శనాలు నిలిపి వేయలేదని, మరి రాజన్న ఆలయంలో దర్శనాలు ఎందుకు బంద్ చేస్తున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు.



అంతేకాకుండా ఎక్కడైనా ముస్లిం మసీదులలో హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా ? మరి రాజన్న ఆలయంలో దర్గా ఎందుకని ఆరోపించారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా వెంటనే దర్గాను ప్రత్యేక చోటుకు తరలించాలని లేకుంటే బీజేపీ పార్టీ పక్షాన కోరుకునేది లేదని తెలిపారు. బిజెపి పార్టీ ఎప్పుడు కూడా ఆలయాల అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వం హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించకుండా అభివృద్ధి పనులు చేసుకుంటూ పోవాలని సూచించారు. లేకుంటే రానున్న రోజుల్లో వేలాదిమంది హిందూ సోదరులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మరోసారి హెచ్చరించారు.



ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేశం యాదవ్, రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గోపాటి సురేందర్రావు, వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్, అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, వేములవాడ అర్బన్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, గోపు శేఖర్, వేములవాడ రూరల్ బిజెపి పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల ట్యాక్స్ చెల్లించాలి
## సోమవారం నుంచి ప్రత్యేక తనిఖీలు చేస్తాం
## జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి వంశీదర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 4 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలో సరుకు, ప్రయాణికులను చేరవేసే వాహనాలకు సంబంధించిన 4,419 గల వాహనాల యజమానులు పన్ను చెల్లించాలని జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి వంశీదర్ ఒక ప్రకటనలో సూచించారు. ఆయా వాహనాలు రోడ్డు టాక్స్ కట్టకుండా వినియోగిస్తున్నారని తెలిపారు సిరిసిల్ల డివిజన్ కు సంబంధించి 2,787 వాహనాలు, వేములవాడ డివిజన్ కి సంబందించి 1,632 వాహనాలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండా జిల్లాలో 11,425 వాహనాలు తిరుగుతున్నాయని తెలిపారు. సిరిసిల్ల రెవెన్యూ దివిజన్ లో 6,647, వేములవాడ డివిజన్ లో 4778 ఉన్నట్టు రికార్డ్ లో ఉందని పేర్కొన్నారు. ట్యాక్స్, ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేని వాహనాల యజమానులు ట్యాక్స్ చెల్లించి ఫిట్ నెస్ చేయించుకోవాలని సూచించారు. ఈ నెల 6 వ తేదీ సోమవారం నుంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కేసులు బుక్ చేసి సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.

# వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్ఠాన్ ఖాదీ మేళ కార్మికులకు 20 వేల వరకు క్రెడిట్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 4:**వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిస్టాన్ ఖాదీ మేళాను శనివారం సింగరేణి సి.ఈ.ఆర్ క్లబ్ లో ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, మరియు పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ లు రిబ్బన్ కట్ చేసి ఖాదీ మేళాను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా

ఈనెల 4 నుండి 11 వరకు సి.ఈ.ఆర్ క్లబ్ లో ఉదయం 9 గం?ల నుండి రాత్రి 9గరల వరకు) ఖాదీ మేళా నిర్వహించబడునని వారు తెలియజేశారు. సింగరేణి అనుమతితో సింగరేణి ఉద్యోగస్తులకు రూ? 20,000/-ల వరకు ఖాదీ వస్త్రములు క్రెడిట్ ఇవ్వబడునని 5 కిస్తులలో సాలరీ ద్వారా వసూలు చేయబడతాయని ఖాదీ మేళ నిర్వాహకులు తెలియజేశారు. ఖాదీ వస్త్రములపై%-%30 శాతం ఖాదీ పోలి వస్త్రములపై%-% 30 శాతం పొందూర్ ఖాదీ వస్త్రములపై%-%20 శాతం కోసా సిల్కు వస్త్రములపై 20 శాతం ఉలన్ వస్త్రములపై%-%20 శాతం ఈ ఖాది మేళాలో లభిస్తాయన్నారు. అన్ని రకముల ఖాదీ వస్త్రములు, టవల్స్, చెద్దర్లు, కలంకారి, బెడ్ షీట్లు, లుంగీలు, స్టార్ కార్పెట్స్, సమ్మర్ కూల్ మసలీన్ ఖాదీ, సిల్కు షర్టింగ్, టస్సర్, పాలిస్టర్ ఖాదీ మరియు గ్రామోద్యోగ వస్తువులు స్వచ్ఛమైన తేనే, కుటీర్ సోప్స్, అగరవత్తులు, జీవశక్తి టానిక్, స్టేవియా పౌడర్, సుగర్ తగ్గుటకు మొదలగునవి లభిస్థాయన్నారు. ఈ అవకాశము అందరు వినియోగించుకొని ఖాదీ వస్త్రములు విరివిగా కొనుగోలు చేసి వేలాది నిరుపేద చేతి వృత్తి కుటుంబాలకు పని కల్పించుటకు సహకరించగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు సి.ఈ.ఆర్ క్లబ్ సెక్రెటరీ బానయ్య, ఆర్.చంద్రమౌళి వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతి స్టాన్ మేనేజర్, కె.సంపత్ ఇంచార్జ్, కే సురేందర్ రెడ్డి సహవాక్, ఈ.రాజేష్, పాల్గొన్నారు.



## ఉత్పత్తి పెంపుతో పాటు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

# మందమర్రి ఏరియా జి.ఎం ఎన్ రాధాకృష్ణ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 4** ఉత్పత్తి పెంపుతో పాటు భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని మందమర్రి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ అన్నారు. శనివారం కెకె ఓసీపీలో ఉత్పత్తి మరియు మెయింటెనెన్స్ విభాగాలలో విశేష ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను సత్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జీ.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ %-% ఓబీ బొగ్గుని డిపార్టుమెంటల్ యంత్రాల ద్వారా ఉద్యోగులు ఉత్పత్తి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. మల్లయ్య, మేనేజర్ కె. రామరాజు, ప్రాజెక్ట్ ఇంజనీర్ వెంకట వంశీధర్, సి.ఎం.ఓ.ఏ.ఐ మందమర్రి ప్రెసిడెంట్ రమేష్, ఏ.ఐ.టి.యూ. సి పిట్ సెక్రటరీ ఎం. కుమారస్వామి, సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మణికొండ అలై బలై కి మంచి స్పందన







**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి**భారతదేశ అంతర్భాగం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగర సంస్కృతి ఉట్టిపడేలా కుల మత వర్గ రాజకీయాలకు అతీతముగా భిన్నత్వంలో ఏకత్వంగా కలసి మెలసి జరుపుకునే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విజయ దశమి ఉత్సవాల తదనంతరం అలయి బలయ్ జరుపు కోవడం ఆనవాయితి కాగా అట్టి వేడుకలను మణికొండలో వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యములో శనివారము రోజున ఆహ్లాదకర సాయంత్రపు వాతావరణములో అలకాపూర్ టవున్షిప్ మహాత్మాగాంధీ పార్కు సమీపాన గల ప్రొఫెసర్ జయశంకర్ పార్కు నందు జమ్మి పూజానంతరము సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మాయా జాల ప్రదర్శన, ధ్వన్యనుకరణ, కోలాటం ఆట పాటలతో అతి ఉత్సాహముతో జరుపుకోవడం జరిగినదని వీ ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలియ పరచారు. ఇట్టి శుభకర జనరంజిత దసరా సమ్మేళనముకు అతిథి దేవుళ్ళుగా భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లొల్ల కార్తీక్ రెడ్డితో పాటు స్థానిక నాయకులు, ప్రజలు తండోప తండాలుగా తది తరులు పాల్గొని సమ్మేళనమును జయప్రదం కావించినారు.

# హరీష్ రావుకి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాజీ మంత్రివర్యులు హరీష్ రావుని శనివారం మర్యాదపూర్వకంగా కలసి దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు,హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసం వద్ద నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులతో కలసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హరీష్ రావుని మర్యాదపూర్వకంగా కలసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు,కార్యక్రమం లో టిఎన్జీఓ రాష్ట్ర మాజీ అధ్యక్షులు రాజేందర్,మాజీ సీడీసీ చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,చక్రపాణి ,మాజీ ఆత్మకమిటి చైర్మన్ కృష్ణ గౌడ్, శంకర్ గౌడ్, ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సహాయక కేంద్రం ఏర్పాటు జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా, సంగారెడ్డి జిల్లా జడ్పీ కార్యాలయ భవన సముదాయంలో ప్రత్యేక సహాయక కేంద్రం (హెల్ప్ లైన్) ఏర్పాటు చేయబడినట్లు జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు,స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో ౹జిల్లా ప్రజా పరిషత్ (జెడ్ పీ టీ సీ)మండల ప్రజా పరిషత్ (ఎం పీ టీ సీ)ఎన్నికల నేపథ్యంలో నామినేషన్లు,పరిశీలన,ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ మరియు ఇతర ఎన్నికల సంబంధిత విషయాలపై సమాచారం, ఫిర్యాదులు, దరఖాస్తుల స్వీకరణ కొరకు ఈ కేంద్రం ఏర్పాటు చేయబడిందని తెలిపారు,హెల్ప్ లైన్ నంబర్ 8125352721 ద్వారా 24/7 సహాయక సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు,ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రస్తుతం అమలులో ఉందని,ఉల్లంఘనకు సంబంధించిన వివరాలు పై నంబర్ ద్వారా తెలియజేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు,జిల్లా ప్రజలు ఎన్నికల నిర్వహణ, ఫిర్యాదులు, సమాచారానికి సంబంధించి, సహాయక కేంద్రాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

# హైదరాబాదు లో తొలి టెస్లా కారు




హైదరాబాద్ హైదరాబాద్లో తొలి టెస్లా కారు అడుగుపెట్టింది. కొంపల్లికి చెందిన డాక్టర్ ప్రవీణ్ కోడూరు దీన్ని ముంబైలోని టెస్లా షోరూమ్లో కొనుగోలు చేసి హైదరాబాద్కు తీసుకొచ్చారు. మన దేశంలో 5 టెస్లా కార్లు ఉండగా,6వ టెస్లా కారు ను కొంపల్లి కి చెందిన డాక్టర్ కొనుగోలు చేశారు . గత నెల 27న మద్యాహ్నం 3 గంట లకు ముంబైలో కారు డెలివరీ తీసుకున్నానని, అక్కడి నుంచి ఆ కారు నడుపు కొంటూ పుణెలో ఒకసారి, షోలాపూర్లో మరోమారు ఆగి చార్జింగ్ చేసుకున్నా మని తెలిపారు ప్రవీణ్ కోడూరు. 770 కి.మీ. ప్రయాణించి హైదరాబాద్ వచ్చామని,పక్క రాష్ట్రం లో కొనుగోలు చేయడం వల్ల 22 శాతం అధికంగా ట్యాక్స్ పడిందని తెలిపారు.

# ఏబీఆర్ యూత్ ఆధ్వర్యంలో యువ చైతన్య దీపం ఫౌండేషన్ ఫుడ్ బ్యాంక్ కు బియ్యం వితరణ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శనివారం రోజున వేములవాడ పట్టణం తిప్పాపూర్ ఏ బి ఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత శరన్నవరాత్రి వేడుకలలో వచ్చిన ఒడిబియ్యాన్ని వేములవాడ పట్టణంలో గల యువ చైతన్య దీపం ఫౌండేషన్ ఫుడ్ బ్యాంకుకు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యుడు శేఖర్ సేనా ప్రతి మాట్లాడుతూ ఫౌండేషన్ ఫుడ్ బ్యాంక్ ద్వారా వేములవాడ పట్టణంలో యాచకులు, అన్నార్తులు, అనాథలు, నిరుపేదలు లాంటి వారందరికీ అన్నదానం చేస్తున్నాం, తిప్పాపూర్ ఏబీఆర్ యూత్ అందజేసిన ఈ బియ్యం ద్వారా ఎంతో మంది ఆకలితో ఉన్నవారి అవసరాలు తీరనున్నాయి అని తెలిపారు. ప్రతిరోజు పేదలకు అన్నదానం చేసే కార్యక్రమంలో భాగంగా ఈ బియ్యం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత మండప కమిటీ సభ్యులు సుంకపాక ప్రశాంత్, సుంకపాక సాయికుమార్, ఆలువల శ్రీకాంత్, ఎదురు గట్ల విష్ణు, సలిమేట సాయి, సుంకపాక రాజు, దగ్గర్ల అనిల్, తదితరులు పాల్గొన్నారు.



Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com